File Copy
Dept of Information and
Public Relations, Hyd. A. P.

VISALAANDHRA, VIJAYAWADA - 4. Phone 376 * * * Regd No. H-203

విశాలాంధ్ర

నం 1836

సంపుటి 14 సంచిక 234] విజయవాడ • 11-11-1964 బుధవారం [4 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు 31 00	రు 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 65	2 90

గుణము పొడుపు
అక్షలాడులు సుప్రయోగించు
సాధారణము పాకెట్టు తీపు ఉమ్మ
సంజీవ్ గారుడ సంధ్రపొడి
సంధ్రసంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అతిమధుర్ నరముల బలవృద్ధి టానిక్
ఓజోలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్రుంగరాజమలక తైలము
మా స్టాకిస్టులుగా నుండుటకు మీ కిష్టమేనా ?

తిండిగింజలు కరువై కేరళలో తీవ్రస్థాయి నందుకున్న ఉద్రిక్తత

తిరువనంతపురంలో మేయరుతోసహా కార్పొరేషన్ సభ్యుల నిరాహార దీక్ష

విద్యార్థి ప్రదర్శనలు, రెండుజిల్లాల్లో విద్యాసంస్థల మూసివేత : క్విలన్‌లో బాష్పవాయు ప్రయోగం

తిరువనంతపురం నవంబరు 10

కేరళలో తిండి గింజల కొరత తీవ్రం కావడంతో ప్రజల్లో ముఖ్యంగా విద్యార్థులలో ఉద్రిక్తత పెచ్చుపెరిగింది. ఆహార దుస్థితి ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించేలా చేయడంకోసం తిరువనంతపురంలో మేయరుతోసహా కార్పొరేషన్ సభ్యులు నేటినుండి నిరాహార దీక్ష ప్రారంభించారు. రాష్ట్రంలో పలుచోట్ల విద్యార్థులు పెద్దఎత్తున ప్రదర్శనలు జరిపారు. క్విలన్‌లో పోలీసులు ప్రదర్శకులపై బాష్పవాయువు ప్రయోగించారు.

క్విలన్‌లో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రజాప్రదర్శనలుజరిగాయి

రాష్ట్రంలోని ఆహార దుస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసికొని వచ్చేందుకు తిరువనంతపురం కార్పొరేషన్ సభ్యులు నేడు బైఠాయింపు ఘట్టం ప్రారంభించారు.

కార్పొరేషన్‌లో 45 మంది సభ్యులలో 33 మంది కౌన్సిల్ సభ్యులు ఈ బైఠాయింపు సమ్మెలో పాల్గొంటున్నారు. నగర మేయరు శ్రీ కె. క్రిష్ణమూరి (యస్ యస్ పి) డిప్యూటీ మేయర్ శ్రీ కె. సి. వామదేవన్ (ఆర్ యస్ పి) ఈ దశకికి నాయకత్వం వహించారు. ఈ కార్పొరేషన్ సభ్యులలో అన్ని రాజకీయ పార్టీలకు చెందినవారు వున్నారు. వీరందరూ ఉదయం 10 గంటలకే పెక్రటేరియట్ భవనం వద్దకువెళ్ళి బైఠాయింపు సమ్మెకు ఉపక్రమించారు.

బైఠాయింపు సమ్మెచేయ తలపెట్టిన కార్పొరేషన్ సభ్యులవెనుక వేలకొలది జనం హర్షధ్వానాలుచేస్తూ ఆహార సమస్యను పరిష్కరించాలని నినాదాలిస్తూ సెక్రటేరియట్ భవన సమీపానికి వచ్చారు.

సెక్రటేరియట్ భవనంవద్ద పెద్దయెత్తున పోలీసు బలగం సమీకరింపబడింది. పోలీసులు ప్రజాసమూహాన్ని భవన ప్రాంగణంలో ప్రవేశించకుండా నిలిపివేశారు.

ఈ విధంగా పోలీసులు ప్రజాసమూహాలను ఆటంకపరచడాన్ని నిరసిస్తూ 1500 మంది విద్యార్థులు సెక్రటేరియట్ భవనంముందు ప్రదర్శన జరిపి భవన ప్రాంగణంలోకి ప్రవేశించటానికి ప్రయత్నించారు

కరస్త్రాణాలు దరించిన పోలీసులు ప్రజలపై విద్యార్థులపై లాఠీచార్జిచేసి గుంపులను చెదరగొట్టారు

ఈ సందర్భంలో ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళదుర్వారని అధికారులు ఆరోపిస్తున్నారు పోలీసులు తిరిగి రాళ్ళను ప్రదర్శకులపై దుష్పటం స్పష్టంగా కన్పడింది.

పోలీసులు, ప్రదర్శకులు పరస్పరం రాళ్ళను విసరుకుంటూ త్రోసుకుంటూ ఘర్షణపడుతుంటే కార్పొరేషన్ సభ్యులు పెద్దపెట్టున ఇన్‌క్విలాబ్ - జిందాబాద్ వంటి నినాదాలు చేశారు. ప్రజలపై తీవ్రంగా లాఠీచార్జిచేసి 11 గంటల సమయానికి పోలీసులు ప్రజా సమూహాలను సెక్రటేరియట్ భవనానికి ఫర్లాంగు దూరంవరకు తరిమారు.

ట్రాఫిక్ నిలుపుదల

సెక్రటేరియట్ భవనం ముందుగా వెళ్ళే బస్సులన్నీ ఆపివేయబడి ఇతర మార్గాలలో ప్రయాణం చేస్తున్నాయి. సెక్రటేరియట్ భవన సమీపంలో ఉద్రిక్త పరిస్థితి పెరిగిన కారణంగా ఆ ప్రదేశంలోని దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి

సెక్రటేరియట్ భవనానికి రెండు ఫర్లాంగుల దూరంలో విద్యార్థులు గుంపుగా నిలబడి ట్రాఫిక్‌కు ఆటంకం కల్పించారని వారిపై పోలీసులు లాఠీచార్జిచేసి చెదరగొట్టారు

గవర్నర్‌తో రాజకీయ నాయకుల భేటీ

గవర్నర్ శ్రీ వి. వి. గిరి నేడు ఉదయం రాజభవన్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాన్ని ఆహారసమస్యను చర్చించే దుకు ఏర్పాటుచేశారు.

ఈ సమావేశంలో పాల్గొనేందుకు బైఠాయింపు సమ్మెచేస్తున్న మేయరు డిప్యూటీ మేయరు రాజభవన్‌కు 11 గంటల సమయానికి బయలుదేరి వెళ్లారు.

నల్గురు విద్యార్థులు అరెస్టు

సెక్రటేరియట్ భవన సమీపంలో జరిగిన గలాటాలో పోలీసులపై రాళ్ళు దువ్వారనే నేరంపై ఆయుర్వేద కళాశాలకు చెందిన ముగురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులను పోలీసులు కొట్టారని ఆ విషయమేదో తేల్చాలని ఒక పోలీసు అధికారిని విద్యార్థులు నిలదీసే అయనను అవమానం చేశారనే నేరంపై మరో విద్యార్థిని కూడా పోలీసులు అరెస్టుచేశారు.

తొలివార్తలు

తిరువనంతపురం. క్విలన్ కొట్టాయం ఎర్నాకుళం త్రిచూర్ పెర్లై, వాసిన్, గోతురుతు చెన్న మంగళం కోట్యమంగళ్ పునలం ఆర్వే పట్టుడు సెవ్వట్టింకర్ నెయ్యమ్ వరకాల తదితర పట్టణాలలోని వేలాది విద్యార్థులు తమ తరగతులను బహిష్కరించి వీధులలో బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిపారు

"మాకు బియ్యం కావాలి" "మాకు బియ్యం ఇవ్వండి" అనే నినాదాలు మారు మ్రోగాయి

ఒక్క తిరువనంతపురంలోనే వెయ్యిమందికి పైగా కళాశాల విద్యార్థులు మూడుగంటలపాటు ప్రభుత్వ సెక్రటేరియట్ గేటువద్ద ప్రదర్శన

(మిగతా 8 వ పేజీలో)

కేరళకు బియ్యం తరలింపునకు శ్రీ శాస్త్రి ఉత్తర్వు

తిరువనంతపురం నవంబరు 9

కేరళలో ఆహార పరిస్థితిని మెరుగు పరచేందుకు సత్వరం యితర రాష్ట్రాలనుండి ధాన్యాన్ని తరలించటానికి ప్రధాని శాస్త్రి ఉత్తర్వులు జారీచేశారు

మొట్ట మొదటిగా ఆంధ్ర ప్రదేశ్ నుండి 50 వ్యాగన్ల బియ్యం ప్రత్యేక రైలులో తరలించబడుతున్నాయి

కేరళ గవర్నర్ సత్వరం బియ్యం తరలింపునకు కావలసిన చర్యలు గైకొన వలసినదిగా కోరుతూ పంపిన టెలిగ్రామ్ నిన్న రాత్రి ప్రధాని శాస్త్రికి చేరింది

ఆంధ్రప్రదేశ్ నుండి కేరళకు బియ్యం తరలించే విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితోనూ ఆహార శాఖామంత్రి శ్రీ బలరామరెడ్డితోనూ శ్రీ శాస్త్రి చర్చించి ఉన్నారు.

కేరళకు చేసే ధాన్య ఎగుమతికి అత్యంత ప్రాముఖ్యత ఇవ్వవలసిందిగా రైల్వేమంత్రిత్వ శాఖకు ప్రధానిశాస్త్రి సూచించారు

ఒరిస్సా, మధ్యప్రదేశ్, మద్రాసు నుండి కూడా బియ్యం ధాన్యం కేరళకు రవాణాచేయబడతాయని అధికారులు ప్రకటించారు.

కేరళకు ధాన్యం తరలింపు

ఎర్నాకుళం నవంబరు 9

విశాఖపట్నం రేవునుండి రేపు కొచ్చిన్ రేవుకు 10 వేల టన్నుల గోధుమలు చేరుతాయని అధికారులు ప్రకటించారు

నవంబరు 15 నాటికి కొచ్చిన్ రేవుకు మరో 8 వేల టన్నుల అమెరికా బియ్యం వస్తాయని కూడా అధికారులు వెల్లడించారు

ఒక వారం, పది రోజుల్లో పాకిస్తాన్‌నుండి 5 వేల టన్నుల బియ్యం గల ఒక స్టీమరు రానున్నదని అధికారులు చెప్తున్నారు

తూర్పు పాకిస్తాన్‌లో ఎన్నికలు ఆరంభం

ఢాకా నవంబరు 10

40 వేలమంది ఎలక్టొరల్ కాలేజీ సభ్యులను ఎన్నుకోవడానికి నేడు తూర్పు పాకిస్తాన్‌లో ఎన్నికలు ప్రారంభమైనాయి. ఈ ఎన్నికలు పదిరోజులు జరుగుతాయి

ఈ స్థానాలకు మొత్తం 1 20 000 మంది పోటీచేస్తున్నారు. ప్రభుత్వవారీ సంయుక్త ప్రతిపక్షవారూ ఎందరెందరికి తమ టిక్కట్టు నిచ్చారో తెలియడంలేదు

ఈ నలభయి వేలమందిలో ఇప్పటికి 2500 మంది పోటీలేకుండా ఎన్నిక అయ్యారు.

పాకిస్తానీ నోట్లు పట్టివేత

కలకత్తా నవంబరు 9

7 వ తేదీన 24 పరగణాలలోని బరుక్ పోట్‌వద్ద ఇద్దరు పాకిస్తానీ పౌరులు దొంగతనంగా భారత భూభాగంలోకి ప్రవేశించినప్పుడు పోలీసులు అరెస్టు చేశారు. వారివద్ద లక్ష ఇరవయ్యయిదు వేల రూపాయల పాకిస్తాన్ నోట్లు పట్టుబడ్డాయి

పదవలో రేవుదాటి భారత భూభాగంపై అడుగు పెట్టగానే పోలీసులు వారిని అరెస్టు చేశారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో ఎన్నికలతీరు చూసి ప్రభుత్వపక్ష ఆందోళన

కరాచీ నవంబరు 9

పశ్చిమ పాకిస్తాన్‌లో 10 రోజులుగా జరుగుతున్న పోలింగ్ నేటితో ముగిసింది. పరిశీలకుల అభిప్రాయం ప్రకారం వోటర్లు సంయుక్త ప్రతిపక్ష పార్టీలను బాగానే సమర్థించారని చెప్పబడుతుంది

పాకిస్తాన్‌లో 80 వేల సభ్యులు గల ఎలక్టరల్ కాలేజీకి ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సంఖ్యలో సగం తూర్పు పాకిస్తాన్ నుంచీ, సగం పశ్చిమ పాకిస్తాన్ నుంచి ఎన్నుకోబడతారు. పశ్చిమ పాకిస్తాన్‌లో నేటితో ఎన్నికలు ముగిశాయి. ఇంత రేపు తూర్పుపాకిస్తాన్‌లో జరగాలి

అనేక స్థానాలలో తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రభుత్వ పార్టీ విశేష ప్రయత్నపడవలసివచ్చింది. అన్నిచోట్లా కూడా ఓటర్లు విశేష సంఖ్యలో రావడం చూశాక అయూబ్ ఖాన్ నాయకత్వాన పనిచేస్తున్న ప్రభుత్వపార్టీకి అంత సులభ విజయం చేకూరదని భావించబడుతుంది.

ఎన్నికలు ప్రారంభం కాక పూర్వం పశ్చిమ పాకిస్తాన్‌లో మాటికి 90 స్థానాలు తమవనే ధీమా ప్రభుత్వపార్టీకివుంది. ఈ పదిరోజుల పోలింగు తర్వాత ఆ అవకాశంలేదని అర్థం అయింది

తగినంత నిర్మాణబలం లేక పోయిన సంయుక్త ప్రతిపక్షాలు పశ్చిమ పాకిస్తాన్‌లో మాటికి 25 స్థానాలు సంపాదించుకొన్నాయని చెప్పవచ్చు. ప్రభుత్వపార్టీ 50 శాతం కన్న గెలుచుకొనలేక పోయిందని పరిశీలకులంతనా మిగిలిన వాడు స్వతంత్రులు, వాడు ఎటుమొగేదీ స్థిరంకాలేదు

1965 మార్చిలో ఈ ఎలక్టరల్ కాలేజ్ సభ్యులు అధ్యక్షుని ఎన్నుకుంటారు. అంత వరకూ ఈ తటస్థుల అభిమానా లెటుంటామో చెప్పటం సాధ్యం కాదు

తూర్పు పాకిస్తాన్‌లో ఎన్నికలు రేపు (10 వ తేదీన) ప్రారంభ మవుతాయి. ఇక్కడ సంయుక్త ప్రతిపక్షం ఎక్కువ నిర్మాణయుతంగా వుంది. ప్రజలలో వారికి పలుకుబడివుంది. పాకిస్తాన్‌లో పార్లమెంటరీ ప్రజాతంత్రాన్ని నెలకొల్పాలనే దిమాండును వారు గట్టిగా బలపరుస్తున్నారు

సంయుక్త ప్రతిపక్షాలు వూహిస్తున్న విధంగానే తూర్పుపాకిస్తాన్‌లో ఎన్నికలు జరిగితే అధ్యక్ష ఎన్నికలలో పోటీ చాలా నిశితంగా వుంటుంది. శ్రీమతి జిన్నా నెగ్గినా, అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నెగ్గినా తేడా చాల కొద్దిగానే వుంటుంది.

అధ్యక్షులుగా ఎవరు ఎన్నుకోబడినా పాకిస్తాన్‌లో పూర్తి ప్రజాతంత్రం పునస్థాపించబడాలని ప్రజలు కోరుతున్నారనేది

(మిగతా 8 వ పేజీలో)

బ్రెజ్నెవ్ - చౌ ఎన్ లై సమావేశం

మాస్కో నవంబరు 9

చైనా ప్రధాని చౌ-ఎన్-లై సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి బ్రెజ్నెవ్"ల మధ్య నేడిక్కడ రెండుగంటలపాటు ప్రత్యేకసమావేశం జరిగింది

ఈ సమావేశానికి ముఖ్య నాయకులు మాత్రమే హాజరయ్యారని చౌ-ఎన్-లై ఈ సారం మధ్యభాగం వరకు ఇక్కడ వుంటారని విశ్వసించబడుతున్నది.

సోవియట్ చైనా, తదితర కమ్యూనిస్టు దేశాల నాయకులు నేడిక్కడ జనాంతికంగా సమావేశం జరుపుతున్నారని తెలియచెప్పింది

ఒక్క అల్బేనియా మినహాయింపు తక్కిన 12 సోషలిస్టు దేశాల అగ్రనాయకులు చైనా ప్రధాని చౌఎన్‌లైతోసహా మాస్కోలో వున్నారు. ఈ నాయకులు అనేక గ్రూపు సమావేశాలు జరుపుతున్నట్లు ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారని రాయిటర్ విలేఖరి రాస్తున్నాడు

శాస్త్రికి, మాంచెస్టర్ గార్డియన్ ప్రశంస

లండన్ నవంబరు 9

భారతదేశం అణ్వస్త్రాలను నిర్మించాలన్న కొంతమంది సహచరుల కోరికను తిరస్కరించటం ద్వారా ప్రధాని శాస్త్రి సక్రమమైన విధానాన్ని చేబట్టాడని నేడిక్కడ 'మాంచెస్టర్ గార్డియన్' దినపత్రిక తన సంపాదకీయంలో పేర్కొన్నది

బ్రిటన్ ఫ్రాన్స్ చైనాలలో అణ్వాయుధాలను కలిగి వుండటానికి ఎంత అధికారముందో భారతదేశానికి కూడా అణ్వస్త్రాలను కలిగిఉండేందుకు నిర్మించుకునేందుకు అంత అధికారం ఉంది కనుక అణుబాంబులను నిర్మించాలి అని భారతదేశంలో వాదించేవారి వాదనను అర్థంచేసుకోగలం అయినప్పటికీ ఆ వాదనను శ్రీ శాస్త్రి నిరాకరించడం ఎంతో సమంజసమైన విషయం అని మాంచెస్టర్ గార్డియన్ తన సంపాదకీయంలో పేర్కొన్నది.

నవంబరు 12 వ తేదీన గిద్దలూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ

గిద్దలూరు, నవంబరు 9

గిద్దలూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఈ నెల 12 వ తేదీన కురిమెళ్ళలో జరుగుతుంది. మహాసభకు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పూల సుబ్బయ్య శ్రీ పోతవరామిరెడ్డిగార్లు హాజరౌతారు. ప్రతినిధులు 11 గంటకి కురిమెళ్ళకు చేరాల్సి వుంటుంది.

గండం గడిచి గట్టెక్కిన బ్రిటిష్ లేబరుప్రభుత్వం

కామన్స్ సభలో 7 ఓట్లు తేడాతో అభినందన తీర్మానం వీగిపోయిన వైనం

లండన్ నవంబరు 9

ఇరవై మైదు రోజుల క్రితం ఏర్పడిన బ్రిటిష్ లేబరు ప్రభుత్వం నేడు పార్లమెంటులో ఏడు వోట్ల మెజారిటీతో గండంగడిచి గట్టెక్కింది.

బ్రిటన్‌లో ఉక్కు పరిశ్రమను తిరిగి జాతీయం చేస్తున్నందుకు లేబరు ప్రభుత్వాన్ని అభినందిస్తూ కన్సర్వేటివ్ ప్రతిపక్షం ప్రతిపాదించిన తీర్మానం కామన్సు సభలో 300-307 వోట్లతో వీగిపోయింది.

కామన్సు సభలో లేబరు పార్టీకి కేవలం అయిదు ఓట్ల మెజారిటీ మాత్రమే వున్నది. లేబరు సభ్యులు ఇద్దరు అస్వస్థులై వుండడం వైగా పొగ మంచు దట్టంగా పట్టడంతో స్కాట్‌లండ్ నుంచి రావలసిన లేబరుపార్టీ సభ్యులు దారి మధ్యలోనే ఆగిపోవడంతో లేబరుపార్టీ ప్రభుత్వం వుంటుందా పూడుతుందా అన్నపరిస్థితి ఏర్పడింది. బలే దూర ప్రాంతంలోనిలేబరుపార్టీసభ్యులు నానాఅవస్థలు పడుతూ సకాలానికి కామన్స్ సభకు హాజరు కావడంతో ఈ ప్రమాదం తప్పిపోయింది

తమ ప్రభుత్వాన్ని కాపాడడంకోసం లేబరు పార్టీ సభ్యులు స్కాట్‌లండ్ నుంచి 400 మైళ్ళ దూరం విమానాలలో రైళ్ళలో కారులలో ప్రయాణంచేసి ఎలాగైతే లండన్ చేరారు.

తేరళ ప్రజల బాధలు తాత్కాలికమైనవేనట

ఎర్నాకుళం, నవంబరు 10

కేరళ ప్రజలు తిండిగింజలు దొరకక పడుతున్న బాధలు తాత్కాలికమైనవేనంటూ కేంద్ర రక్షణఉత్పత్తిశాఖమంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలే దీక్కడ పలివిచ్చారు

సుప్రీమ్ సోవియట్ సమావేశం

డిసెంబరు 9 న

మాస్కో నవంబరు 10

సుప్రీమ్ సోవియట్‌ను డిసెంబరు 9 వ తేదీని సమావేశపరిచేందుకు అధ్యక్షవర్గం నిశ్చయించిందని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది

సోవియట్ నాయకత్వమార్పుపై భారత కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

తిరువనంతపురం నవంబరు 9

సోవియట్ యూనియన్ ఇప్పటివరకు అనుసరిస్తున్న విధానాలు సరియైనవేనని వాటినే ఇక ముందుకూడా కొనసాగిస్తామని, అమలు పరుస్తామని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం, సోవియట్ ప్రభుత్వం చేసిన విధాన ప్రకటనలు, ఇచ్చిన హామీలు కమ్యూనిస్టు పార్టీలలోను మిత్రదేశాలలోను కృశ్చేవ్ పదవీ విరమణవల్ల కల్గిన ఆందోళనను ఉపశమింప చేయటానికి బాగా దోహదమిచ్చాయని కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి ప్రకటించింది

ఇక్కడ గతవారంరోజులుగా జరుగుతున్న జాతీయసమితి సమావేశం నేటితో ముగిసింది. సోవియట్ నాయకత్వంలో వచ్చిన మార్పులపై జాతీయ సమితి చేసిన ప్రకటనలో ఇంకా ఇలా ఉంది:

మార్పు అవసరమని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ భావించింది అయితే ప్రపంచ ప్రజాభిప్రాయంపై ఈమార్పువల్ల కలిగే ఫలితాలపట్ల మరింత శ్రద్ధవహించి మార్పుచేసి ఉండవలసింది

నాయకత్వంలో మార్పు జరిగిన పద్ధతి విధానం మరోకసారి సోవియట్ ప్రజాస్వామ్య నవిధాన సమస్యను ముందుకు తెచ్చింది ఆ సమస్యపై మరింత చర్చ జరగవలసిన అవసరాన్ని ప్రస్ఫుటం చేస్తూంది" అని ఆ ప్రకటనలో ఉంది

మార్క్సిజం - లెనినిజం 1957 1960 మాస్కో ప్రకటనలు ఈ దేశంలోని చారిత్రక పరిస్థితులలో పార్టీ ప్రజలు పొందుతున్న అనుభవం ప్రాతిపదికగా తన కార్యక్రమాన్ని విధానాలను నిర్ణయించుకొనే మార్గాన్నే భారత కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తుందని జాతీయ సమితి స్పష్టీకరించింది

ఇతర దేశాల పార్టీలు అనుభవాన్నుండి నేర్చుకుంటూనే మన ప్రజల చైతన్యానికి, మన దేశపరిస్థితులకు ప్రత్యేకతకు అనుగుణమైన సొంత మార్గాలను సాధనాలను ఎత్తుగడలను పోరాటరూపాలను మన పార్టీ రూపొందించుకోవాలి. ప్రపంచకమ్యూనిస్టు ఉద్యమంలోను, దాని అగ్రగామియైన సోవియట్ కమ్యూనిస్టు పార్టీలోను ఐక్యత, సంఘీభావాన్ని నిలబెట్టుకుంటూనే, ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాల నిర్వహణలో పార్టీ జాతీయ సమితి సమావేశాలూ మహాసభలూ ఆయా సమయాలలో రూపొందించిన విధానాలకు మన పార్టీ కట్టుబడి ఉంటుంది అని జాతీయ సమితి తన ప్రకటనలో ఉద్ఘాటించింది.

అనారోగ్యం, వార్ధక్యం కారణంగా కృశ్చేవ్ రాజీనామా యిచ్చారన్న వార్త ప్రపంచంలోని ప్రగతిశీలురకు ఆశ్చర్యాన్ని దిగ్భ్రాంతిని కలిగించిది శాంతి శాంతియుత సహజీవనం స్నేహసంబంధాలు కొత్తగా విముక్తిపొందిన దేశాలకు సహాయం, నిరాయుధీకరణ, అంతర్జాతీయ ఉద్రిక్తత సడలింపు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవటం మున్నగు సమస్యలకు సంబంధించిన విధానాలకు యించుమించు ప్రతీకగా కృశ్చేవ్ ప్రపంచ లో పరిణతి చెందుతూ వచ్చినందుననే ఇత ఆశ్చర్యం దిగ్భ్రాంతి సంభవించాయని జాతీయ సమితి తన ప్రకటనలో వివరించింది

కృశ్చేవ్ నాయకత్వ హయాంలోనే భారత-సోవియట్ స్నేహం ప్రగాఢమైనదని ఇండియా చైనా సరిహద్దుసంఘర్షణ చెలరేగినా అస్నేహం చెక్కు చెదరకుండా నిలిచిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పార్టీ నాయకత్వంలోను, ప్రభుత్వ నాయకత్వంలోను మార్పులు తీసుకురావటం అన్న సమస్య సోవియట్ యూనియన్ అంతరంగిక సమస్య అన్నది నిస్సందేహం అయితే ఈ మార్పుల ప్రభావం ప్రపంచ విధానాలపైన, ఇతర దేశాలలోని పార్టీలపైనా ప్రసరించే సందర్భంలో కోటాను కోట్ల ప్రజల జీవితాలపై దీని ప్రభావం ఇదే సందర్భంలో ఇది యావత్ప్రపంచానికి అన్ని పార్టీలకు ఆందోళన కలించే సమస్య కాక మానదు అని ఆ ప్రకటనలో స్పష్టం చేశాయి.

కృశ్చేవ్ నిష్క్రమణ వల్ల సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వము అనుసరిస్తున్న మూల విధానాలలో మార్పు రాకపోయినా ప్రధాన విధానాలలో మార్పు లేమైనా రాగలవా అన్న సందేహం ఏర్పడింది. చైనా కమ్యూనిస్టుపార్టీ ఈ విధానాలపైనా అందులోను ప్రత్యేకంగా కృశ్చేవ్‌పైనా అత్యంత తీవ్రమైన దాడిని సాగిస్తూరావడాన్నిబట్టి తమ ఆందోళన ఏర్పడుతున్నది.

కృశ్చేవ్ యిచ్చిన రాజీనామా ఆమోదించబడి దటూ ముక్తసరిగా ప్రకటించి పూరుకోవడం, కృశ్చేవ్ చేసిన సేవకు ప్రశంస తెలుపకపోవడం సైగా ఆయన రాజీనామాకు దారితీసిన తీర్పులు కారణాలు ఏవో వివరించకపోవటంతో ఈ ఆందోళన నర్వత్రా మరింత అధికమైందని ఆ ప్రకటనలో వివరించారు.

సిద్ధాంత, రాజకీయ పార్టీ నిర్మాణాలకు సంబంధించిన చైనా కమ్యూనిస్టుపార్టీ విధానాలను అంగీకరించేవారు వారివైపు మొగ్గుచూపేవారు కృశ్చేవ్ నిష్క్రమణకు హర్షం ప్రకటిస్తూ చైనా కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ఆమోదించినదని ఇక ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంకూడా అదేవని చేస్తుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు ఇండియాలో పార్టీని చీల్చి, తమ సొంత ముఠాను

(మిగతా 8 వ పేజీలో)

రష్యాతో సత్సంబంధాలకు టర్కీ నిర్ణయం

అంకారా నవంబరు 10

సోవియట్‌తో సత్సంబంధాలను ఏర్పరచుకోడానికే తమ ప్రభుత్వం నిశ్చయించుకున్నదని టర్కీ అధ్యక్షులు జనరల్ గుర్సెల్ నేడు ప్రకటించారు అట్లాంటిక్ కూటమి నుండి వైదొలగకు డానే సోవియట్‌తోనూ ఇతర పొరుగుదేశాలతో సత్సంబంధాలను పెంచుకోవడమే తమ విధానమని ఆయన నొక్కి చెప్పారు

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ అస్తమయం

గుంటూరు నవంబరు 10

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ నేడిక్కడ మధ్యాహ్నం 2-30 గంటలకు కన్నుమూశారు

తొలివార్త

కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ పరిస్థితి చాలా తీవ్రంగావున్నది

ఎ ఐ సి సి సమావేశం సమాప్తమైన తరువాత నిన్న వీరికి ఆకస్మాత్తుగా సుస్తీ చేయటంవల్ల గుంటూరు జనరల్ హాస్పిటల్లో వీరిని నిన్న చేర్చించటం జరిగింది.

ఈవాళ వీరి పరిస్థితి చాలా తీవ్రంగా వున్నదని ఉదయం 10 గంటల సమయంలో వీరు సమీపపు నరి ఔన్సుల రక్తాన్ని తక్కుతున్నారని తెలియజేయబడింది.

శ్రీ కామరాజ్ శ్రీ యు ఎన్ ఢేబర్ శ్రీ మొరార్జీదేశాయ్ ప్రభృతులు వీరివద్దనే వున్నారు

శ్రీ రాజగోపాలన్ భార్య ఢిల్లీ నుండి బయల్దేరారు ఈవేళ మధ్యాహ్నానికి ఆమె ఇక్కడకు చేరుకుంటారని తలంచబడుతున్నది

ప్రస్తుతం వీరిపరిస్థితి ఏ విధంగా వుందో తెలుసుకొనేందుకు దేశం నలుమూలలనుండి వాకబు చేస్తూ టెలిఫోన్స్ చేస్తూవున్నారు

వీరికి నిన్న ప్రదమంలో కడుపులో నొప్పి వచ్చిన కారణంగా అసువత్రిలో చేర్చించటం జరిగింది.

శాంతి-అంతర్జాతీయ సహకార మహాసభ ప్రతినిధులకు సూచన

నిడదవోలు నవంబరు 7

ఈ నెల 14 వ తేదీనుండి ఢిల్లీలో ప్రారంభం కానున్న ప్రపంచ శాంతి-అంతర్జాతీయ సహకార మహాసభకు వెళ్ళే ప్రతినిధులకు ప్రదేశ్ శాంతిసంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి. వి. యల్ యన్ రాజుగారు ఈ దిగువ సూచనలను ప్రకటిస్తున్నారు:

"మీకు ఢిల్లీలో ఆహ్వానసంఘం వసతి ఏర్పాటుచేసింది. కావున మీరు ఏ రోజు ఏ ట్రెయిన్‌లో ఢిల్లీచేరేది ముందుగా శ్రీ చిత్తా విశ్వాన్, కన్వీనర్ 14 వ జనవరి పేరుకు న్యూఢిల్లీకి తెలియచర్చ కోర్తాను వారి ఫోన్ నంబరు 40899

మీ భోజనం, తదితర ఖర్చులు మీరే భరించుకోవలసి వుంటుంది.

ఢిల్లీలో వాతావరణం శీతలంగా వుంది గావున ప్రతినిధులు చలి కాపుదలకు దుస్తులు తెచ్చుకోవాలి.

ప్రతి ప్రతినిధునుం రెండు రూపాయలు మాత్రం.

మీకు ప్రత్యేకంగా పోస్టుచేసిన కార్డును ఢిల్లీలో అర్హతా పత్రంగా చూపవచ్చు

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ మహాసభకు సన్నాహాలు

విరివిగా విరాళాలు వసూలు చేయాలని పార్టీ కార్యకర్తలకు ఆహ్వానసంఘం విజ్ఞప్తి

గుంటూరు నవంబరు 10

ఆంధ్రప్రదేశ్ 10 వ కమ్యూనిస్టుపార్టీ మహాసభ నవంబరు 18 న గుంటూరులో ప్రారంభంకానున్న సందర్భంలో మహాసభకు కావలసిన ఏర్పాట్లకు సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి. పట్టణంలో దేశరేవన ఏర్పాట్లు నిర్విరామంగా జరుగుతున్నాయి

గుంటూరుజిల్లాలో వివిధ ప్రాంతాలలో ధనసహాయంలోనూ, వస్తురూపంలోనూ విరాళాలు వసూలు చేయబడుతున్నాయి.

నందిగామ 1 బస్తా బియ్యం వల్లభాపురం 1 బస్తా జూపూడి ½ బస్తా వెనిగండ్ల ½ బస్తా వెనిగండ్ల హరిజనవాడ ½ బస్తా చిరువూడు 2 వేల విమ్మకాయలు మాతక్కి, వడ్లపూడి ఏరియా 8 బస్తాల కూరగాయలు పెదకూరపాడు 2 బస్తాల వప్పిమిరపకాయలు అమ్మనబ్రోలు 2 బస్తాల గోంగూర వంపటానికి వాగ్దానాలు వచ్చాయి

జిల్లాలోని వివిధప్రాంతాలలోని పార్టీశాఖలన్నీ కదలి విరివిగా విరాళాలు వసూలుచేయాలని ఆహ్వానసంఘం విజ్ఞప్తిచేస్తున్నది.

విరివిగా విరాళాలు వసూలు చేయాలని పార్టీ కార్యకర్తలకు ఆహ్వానసంఘం విజ్ఞప్తి

విశాలాంధ్ర

ఆహార రంగంలో ప్రభుత్వ విధానాల వైఫల్యం

ప్రభుత్వ ఆహార విధానాల వైఫల్యం అతి నగ్న రూపంలో కేరళలో వ్యక్తమౌతున్నది

నవంబరు 1 నుండి కేరళలోని ముఖ్యపట్టణాలలో అనధికార రేషనింగ్ ప్రారంభమైంది కాని రేషన్ షాపులలో నియ్యం లభించటం లేదు ప్రైవేటు వర్తకం ఆగిపోయింది ప్రభుత్వం చేతులలో సరుకు లేదు

కేరళ ముఖ్య నగరాలన్నిటా నేడు విద్యార్థులు తదితరులు "మాకు తిండి పెట్టండి" అనే నినాదాలతో ప్రదర్శనలు చేస్తున్నారు తిరువనంతపురం క్విలన్ జిల్లాలలో ప్రాథమిక పాఠశాలలు ఇంజనీరింగ్ వైద్యకళాశాలలుమినహాయిగతాఉద్యాలయాలన్నిటినీ ఈ నెల 19 వ తేదీ వరకు ప్రభుత్వం మూసివేసింది విద్యార్థుల ప్రదర్శనలను చెదరకొట్టేందుకు ప్రభుత్వం క్విలన్‌లో బాష్పవాయువు ప్రయోగించింది వెంటనే విమానాలద్వారా నైనాసరే ఆహార ధాన్యాలను సప్లయి చేయవలసిందిగా కేరళ గవర్నర్, కేంద్రానికి అత్యవసర అభ్యర్థనలు చేస్తున్నారు

ఇదీ నేట కేరళస్థితి

కాని నిన్న గాక మొన్న గుంటూరులో అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశం ఆహార సమస్యపై ఆమోదించిన తీర్మానంలో ఈ తీవ్రతకు సంబంధించిన గుర్తింపు ఏమాత్రమూలేదు పైగా అనవసరమైన ఆందోళనకుఏమాత్రం ఆధారం లేదంటూ వాస్తవ పరిస్థితులకు పూర్తి విరుద్ధంగా ఆ తీర్మానం ఇలా పేర్కొన్నది

ప్రభుత్వం ఆర్డినెన్సును ప్రమోగించినందుకు కమిటీ సంతృప్తిని వెలిబుచ్చుతున్నది నేరస్తులను వెన్నెంటనే, కఠినంగా శిక్షించి ధరల విధానాన్ని అమలు జరపటానికి ఈ చర్య తోడ్పడుతుంది. ఎట్టి అవసరమైన ఆందోళనకుగాని భయాక్రాంతానికిగాని ఆధారంలేదని కమిటీ ఈ సందర్భంలో నొక్కి చెప్పదలచు కున్నది ఈ ఏటి వంటలు బాగున్నాయి కనుక రాబోవు కాలంలో పరిస్థితిని ఆశాభావంతో ఎదుర్కొన వచ్చును"

అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఈ తీర్మానాన్ని చర్చించి, ఆమోదించుతున్న సమయంలోనే కేరళలో విద్యార్థుల హాస్టళ్ళలో భోజన సౌకర్యాలు లేనందుకు నిరసనగా వీధులలో ప్రదర్శనలు ప్రారంభించారు

కాలే కడుపుతో, అర్ధాకలితో కళాశాలలకు హాజరుకాలేక, వీధులలో ప్రదర్శనలు చేస్తున్న కేరళ విద్యార్థుల గోడును "అనవసర ఆందోళన'గా భావించలేముగదా!

కాని కాంగ్రెసు నాయకులు అలా భావించారు అదే వారి ప్రత్యేకత

ప్రభుత్వం ఇంతవరకూ ఆహార సంక్షోభ పరిష్కారానికంటూ కొన్ని చర్యలు తీసుకున్నది ధాన్యం ధరలు నిర్ణయిస్తూ ప్రకటన చేసింది ఆహార ధాన్యాల కార్పొరేషన్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నది దొంగ నిల్వదారులపై సత్వర చర్యలు తీసుకునేందుకు ఒక ఆర్డినెన్సును ప్రకటించింది

కాని ఈ చర్య లేవీ కూడా తీవ్ర రూపం ధరిస్తున్న ఆహార సంక్షోభాన్ని పరిష్కరించేందుకుతగినట్లుగా లేవు

ఉత్పత్తిదారుల ధరలను ప్రభుత్వం ప్రకటించిందే గాని ఉత్పత్తి చేసే రైతులుండి సరాసరి ధాన్యం కానే ఏర్పాట్లను మాత్రం చేయలేదు అందువలన రైతులు తమధాన్యాన్ని తక్కువ ధరలకు నిల్వదారులకు భూస్వాములకు అమ్ముకోవలసివస్తున్నది ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రయోజనాన్ని పొందేది సామాన్యరైతులు కాదు భూస్వాములు నిల్వదారులుమాత్రమే

కొత్త పంట మార్కెట్లోకి వచ్చే సమయంలో తక్కువ ధరలకు ఆహార ధాన్యాలు లభించాలి కాని ప్రభుత్వం నిర్ణయించిన ధరలు అలాలేవు బ్లాక్ మార్కెట్లోనే రేటుకు వినిమయదారు సరుకు కొనుక్కోవలసి వస్తున్నదో, ఆ ధరలనే ప్రభుత్వం స్థిరపరచింది

ఆర్డినెన్సుప్రభుత్వం ప్రకటించిన మాట నిజమే కాని ఆ ఆర్డినెన్సును ఉపయోగించి ఇంతవరకూ తీసుకున్న చర్యలులేవు

కేరళలో రేషన్ షాపులలో తిండి గింజలులేవు ప్రైవేటు వ్యాపారులవద్ద ధాన్యంనిల్వలు లేకపోలేదు ఆర్డినెన్సునువారిపై ప్రభుత్వంఎందుకు అమలు జరపదు?

ప్రభుత్వ విధానాలుఅమలుజరుగుతున్న తీరుఇది

కాని ఎ ఐ సి సి అమోదించిన తీర్మానం ఈ వాస్తవ పరిస్థితులను ఏమాత్రం గుర్తించకుండా, ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలకు హర్షం వెలిబుచ్చి ఊరుకున్నది

"దేశంలోని ముఖ్యనగరాలన్నిటిలోనూ రేషనింగ్ ఏర్పరచాలనే సూచన తీర్మానంలో మాటమాత్రంగా నైనాలేదు ప్రభుత్వం వెన్నెంటనే పరుకు కొనుగోలుకు పూనుకోవాలనే సలహా లేదు దొంగ నిల్వదారులు బోకు వ్యాపారులు అడుగడుగునా ప్రభుత్వ ఉత్తర్వులను ఏమాత్రమూ భాతరుచేయక ప్రభుత్వఉత్తర్వులను ధిక్కరిస్తూ కృత్రిమ పంటభాన్ని కల్పిస్తుండగా వారి నంఘ వ్యతిరేక చర్యలను పేరుకైనా ఈ తీర్మానం ప్రస్తావించలేదు

ఇలా ప్రస్తావించక పోవటం యాదృచ్ఛికం కాదు

రేషనింగ్ ప్రతిపాదనను పెక్కు రాష్ట్రాల ముఖ్య మంత్రులు వ్యతిరేకిస్తున్న విషయం జగద్విదితం ధాన్య వ్యాపారస్తులతోనూ, దొంగ నిల్వదారులతోనూ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకుగల సన్నిహిత సంబంధాలు ఉభయుల మధ్య జరుగుతున్న బాలూచీ ఒప్పందాలు, ఇందుకు కారణం గుంటూరు సమావేశంలో రేషనింగు సమస్యపై అంతిమ నిర్ణయం జరుగుతుందని లోగడ ఒక ప్రకటన వెలువడ్డది. ఇప్పుడు ఈ తీర్మానంలో రేషనింగ్ మాటే లేదు

ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం చర్చలో మాట్లాడుతూ నవంబరు 17, 18 తేదీలలో ఢిల్లీలో జరిగే ముఖ్య మంత్రుల సభ ఈ విషయమై అంతిమ నిర్ణయం చేస్తుందన్నారు ఆహార సంక్షోభం వచ్చే నాలుగేండ్ల పాటు కొనసాగే సూచనలున్నాయని కనుక వంట మార్కెట్లోకి వచ్చే ప్రస్తుత సమయంలోనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు పూనుకోవాలని సూచించారు నవంబరు 17, 18 తేదీలలో ఢిల్లీలో ముఖ్యమంత్రులు చేసే నిర్ణయాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలు అచ్చితంగా చిత్తశుద్ధితో అమలు జరపాలని ఒకటికి రెండు సార్లు శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు

రేషనింగ్ ప్రతిపాదనపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రుల వ్యతిరేకతనుదృష్టిలో పెటుకునే శ్రీ సుబ్రహ్మణ్యం ఈ అంశాన్ని పదే పదే నొక్కి చెప్పాడనేది స్పష్టం

రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలను నిర్వర్తించాలని కేంద్రమూ కేంద్రప్రభుత్వం తగినంతధాన్యాన్ని సప్లయి చేయకపోతే మేముఏమిచేయగలమని రాష్ట్రప్రభుత్వాలూ, పరస్పర నిందారోపణలతో కాలం గడుపుతున్న వేగాని దొంగ నిల్వదారులపై ఎక్కడికక్కడ కఠిన చర్యలు తీసుకునేందుకు ఒక ఆర్డినెన్సును ప్రకటించింది

కాని ఈ చర్య లేవీ కూడా తీవ్ర రూపం ధరిస్తున్న ఆహార సంక్షోభాన్ని పరిష్కరించేందుకుతగినట్లుగా లేవు

ఉత్పత్తిదారుల ధరలను ప్రభుత్వం ప్రకటించిందే గాని ఉత్పత్తి చేసే రైతులుండి సరాసరి ధాన్యం కానే ఏర్పాట్లను మాత్రం చేయలేదు అందువలన రైతులు తమధాన్యాన్ని తక్కువ ధరలకు నిల్వదారులకు భూస్వాములకు అమ్ముకోవలసివస్తున్నది ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రయోజనాన్ని పొందేది సామాన్యరైతులు కాదు భూస్వాములు నిల్వదారులుమాత్రమే

కొత్త పంట మార్కెట్లోకి వచ్చే సమయంలో తక్కువ ధరలకు ఆహార ధాన్యాలు లభించాలి కాని ప్రభుత్వం నిర్ణయించిన ధరలు అలాలేవు బ్లాక్ మార్కెట్లోనే రేటుకు వినిమయదారు సరుకు కొనుక్కోవలసి వస్తున్నదో, ఆ ధరలనే ప్రభుత్వం స్థిరపరచింది

ఆర్డినెన్సుప్రభుత్వం ప్రకటించిన మాట నిజమే కాని ఆ ఆర్డినెన్సును ఉపయోగించి ఇంతవరకూ తీసుకున్న చర్యలులేవు

కేరళలో రేషన్ షాపులలో తిండి చటంలేదు గుత్త వర్గాలవట్ల లొంగుబాటు విధానాన్ని నిరర్థించటంలేదు

కేరళలో రేషనింగ్‌ను ప్రభుత్వం అమలు జరపలేకపోతే, మొత్తం రేషనింగ్ పథకానికేప్రజలలో వైముఖ్యం ఏర్పడే ప్రమాదముంది ఆ వైముఖ్యాన్ని అవకాశంగాతీసుకొని స్వేచ్ఛా వ్యాపార వర్గాలు అన్ని రకాలైన కంట్రోళ్ళను మరింత తీవ్రంగా వ్యతిరేకించి తీరుతారు

ఆహార సమస్య ఏదో నిదానంగా బాటీగా పరిష్కరించుకోదగినఅంశం కాదు ఇది ప్రజలకు జీవన్మరణ సమస్య రోజుకు రెండుపూటల తిండి గింజలనుకూడా ప్రజలకు ప్రభుత్వం అందించలేకపోతే, గద్దెమీద ఉండే హక్కే ప్రభుత్వం కోల్పోతుంది

కనుక ప్రభుత్వం వెన్నెంటనే, టోకు ధాన్య వ్యాపారాన్ని జాతీయం చేయటం, దొంగ నిల్వలను ప్రజా సహకారంతో బైటికిలాగి, ప్రజలకు సరుకు అందించటం వంటి చర్యలకు పూనుకోవాలి ఇటీవల కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సును ఏదో బెదిరింపుచర్యగాకాక వెన్నెంటనే దొంగ నిల్వదారులపై అమలు జరపాలి

ఈ చర్యలను ప్రభుత్వం తీసుకునే విధంగా ప్రజలు, ప్రజాతంత్రవాదులు ఐక్యంగా ఉద్యమాన్ని పోరాటాలను కొనసాగించవలసి ఉంటుంది

గుత్త వర్గాలతో, ధాన్యం నిల్వదారులతో లాలూచీపడి వారిపై కఠిన చర్యలను తీసుకో నినాకరిస్తున్న ప్రభుత్వ విధానాలను మార్పించటానికి అదొక్కటే ఏకైక మార్గం

కరువులో అధికమాసం

ధాన్యం దుకాణం, కిరసనాయిలు డిపో అగ్నికి ఆహుతి

కొట్టాయం నవంబరు 8

సుమారు 250 క్వింటాళ్ళు ఆహారధాన్యాలు నిల్వవున్న ఒకటోకు దుకాణం ఒక కిరసనాయిలు డిపో ఇక్కడకు 12 మైళ్ళ దూరంలో గల చెంగన్ చెర్రిలో అగ్నికి ఆహుతైపోయినట్లు నేడిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి

ఇక్కడ నుండి వెళ్లిన అగ్నిమాపక దళం వారు రెండు గంటలు ఆ మంటలతో పోరాడి వాటిని అదుపులోకి తెచ్చారు

రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టమైనదు పుటుందని అంచనా,

ఒక లారీలోవున్న టాంకు నుండి ఒక డ్రమ్‌లో కిరసనాయిలు నింపుతూవుండగా ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసుల కథనం

లండన్‌కి ప్రధానిశాస్త్రి రాక భారత-బ్రిటిష్ స్నేహసంబంధాల్లో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభిస్తుందని లండన్‌లోని అభిజ్ఞవర్గాల వ్యాఖ్య

మరొక సాహూ - జైన్ పితలాటకం వెల్లడి

బీహారులోని సైకిల్ ఫ్యాక్టరీని కొల్లగొట్టి దివాళా తీయించిన తీరు

భారతదేశంలోని సైకిళ్ల ఉత్పత్తి పరిశ్రమలో ప్రధానమైన హిందూస్థాన్ వెహికల్స్ కంపెనీ మూతపడిపోయే స్థితిలోవుంది ఇది సాహూ-జైన్ ముఠా యాజమాన్యంలోవుంది ఈ కంపెనీ నిర్వహణలో మానేజిమెంటు అవకతవకల వల్లనే ఈ ఫ్యాక్టరీ మూతపడే ప్రమాదంలో చిక్కుకున్నదని తెలుస్తున్నది

ఈ ఫ్యాక్టరీ పీకలంలోనైనా మూతపడ వచ్చునని ఇందులో పనిచేస్తున్న కార్మికులు ఆందోళన చెందుతున్నారు

ఈ కంపెనీ మానేజిమెంటు బాధ్యతలను ఎన్ ఏ జైన్ స్వయంగా చూస్తున్నారు మానేజిమెంటులోని అవకతవకల్లో ఈ కంపెనీ దివాళా స్థితికి చేరింది

ఈ ఫ్యాక్టరీ మూతపడితే ఇందులో పని చేస్తున్న 450 మంది నిరుద్యోగులై పోతారు సాలీనా రు 40 లక్షలు విలువచేసే 25 వేల సైకిళ్ళ ఉత్పత్తి ఆగిపోతుంది పారిశ్రామికంగా వెనకబడివున్న బీహారుకు ఈ ఫ్యాక్టరీ మూతపడడం పెద్ద దెబ్బ

ఈ ఫ్యాక్టరీని మూసివేస్తునట్టు మానేజిమెంటు ఇంతవరకు అధికారికంగా ప్రకటించక పోయినా గత రెండు నెలలనుంచి ఉత్పత్తిని పూర్తిగా ఆపివేశారు. కార్మికులు ఫ్యాక్టరీలో పనిపాటలు లేకుండా గడవవలసివస్తున్నది ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ముఖ్యమైన సాంకేతిక సిబ్బందిని ఈ దళలోనే పొమ్మనకుండా పాగబెట్టి పంపించివేశారు సైకిళ్ళ ఉత్పత్తికి అవసరమైన ముడిపదార్థాలను దెలివతో తీసుకోకుండా మానేజిమెంటు తిప్పుకొరుతున్నది.

వెంటనే జోక్యం కల్గించుకొని ఈ ఫ్యాక్టరీ మూతపడకుండా ఆరికట్టాలని కోరుతూ హిందూస్థాన్ వెహికల్స్ మజ్దూర్ యూనియన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిపత్రం సమర్పించింది సత్వరం చర్యలుతీసుకోవాలని, కొంతకాలం తరువాత చర్యలు తీసుకొంటే అది శవ పరీక్ష మాత్రమే కాగలదని నివారణచర్య మాత్రం కాజాలదని ఆ వినతి పత్రంలో హెచ్చరించారు

ఆ వినతి పత్రంలోని ప్రధానాంశాలు ఇవి

1 ఈ కంపెనీ నిర్వహణపై వెంటనే దర్యాప్తు జరిపించి కంపెనీ వ్యవహారాలలో అవకతవకలు ఏవైనా వున్నవేమో తేల్చాలి

2 పారిశ్రామిక అభివృద్ధి కంట్రోలు చట్టంక్రింద ఈ కంపెనీ మానేజిమెంటును స్వాధీనం చేసుకోవాలి

3 మానేజిమెంటును స్వీకరించి దానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోతే ఈ ఫ్యాక్టరీని కార్మిక సహకార సంస్థకు అప్పగించాలి.

పూర్వ చరిత్ర

ఈ పరిశ్రమను ఏర్పరచేసినప్పుడు మిషతో సాహూ-జైన్ ముఠా ఈ ఫ్యాక్టరీ మానేజిమెంటును 1959-60 లో తన చేతికి తీసుకొన్నది

ఎస్ ఏ జైన్ మొదట రు 15 లక్షల అప్పును ఈ కంపెనికి ఇచ్చాడు దాని ద్వారా ఈ కంపెనీపై పెత్తనం లాక్కున్నారు 1960 లో ఈ కంపెనీ డైరెక్టర్ బోర్డు అధ్యక్షుడవుని ఈ జైన్ హస్తగతం చేసుకొన్నారు

ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే సైకిళ్ళకు హోల్‌సేల్ ఏజెంట్లుగా సాహూ-జైన్ కంపెనీలో ఒకటి అయిన ఆశోక మార్కెటింగ్‌ను హెచ్చు కమిషన్‌పై నియమించారు ఈ కంపెనీ తరపున కొనుగోలుకు ప్రత్యేకాధికారాలు ఉన్నప్పటికీ కొనుగోలంతా సాహూ-జైన్ కంపెనీ కేంద్ర కొనుగోలు సంస్థ దార్యాపరిచేయిస్తూ దానికి కమిషన్‌యిచ్చే ఏర్పాట్లు చేశారు హిందూస్థాన్ వెహికల్స్ కంపెనీ తరపున పబ్లిసిటీనికూడా సాహూ జైన్‌కు చెందిన ఇండియా ఎడ్వర్టైజింగ్ లిమిటెడ్ కు అప్పగించారు

ఈ విధంగా ఈ కంపెనీపై సర్వాధికారాలను సాహూ-జైన్ కంపెనీ స్వాధీనం చేసుకొని హిందూస్థాన్ వెహికల్స్ కంపెనీ పూర్తిగా పీల్చి పిప్పిచేసింది జైన్ యిచ్చిన 15 లక్షల అప్పుకు 8 కాలం ఎడ్డీని గోల్డ్ కాయిన్ వగైరా చేసుకొన్నారు

1959 లో ఈ కంపెనీ 16 వేల సైకిళ్ళ అమ్మకానికి చెలించిన కమిషన్ రు 19 వేలు కాగా, అటు తరువాత హోల్‌సేల్ ఏజెంట్లుగా నియమించబడిన అశోక మార్కెటింగ్ కంపెనీ పుచ్చుకొన్న కమిషన్ ఎంతో ఈ దిగువ పట్టిక తెలుపుతున్నది.

సంవత్సరం	సైకిళ్ళసంఖ్య	కమిషన్
1960	26 000	1 32 000
1961	20 000	1 32 000
1962	28 000	1 70 000
1963	22 000	1 40 000
1964	21,000	1,55 000

ఈ కంపెనీ తరపున ఇండిపెండెంట్ నిర్వహించిన ఇండియా పబ్లిసిటీ లిమిటెడ్‌కు రు 3 లక్షలు ముట్టచెప్పారు అలాగే, కొనుగోలు కమిషన్‌క్రింద సాహూ-జైన్ కంపెనీకి పెద్ద మొత్తం ముట్టజెప్పారు

ఈ ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులకి ఇచ్చే వేతనం శేషలం రు. 40 లు అయితే ఈ కంపెనీకి లాభాలు దండిగనే వచ్చాయి అయితే ఆ లాభాలన్నింటినీ అనేక రూపాలలో సాహూ జైన్ కంపెనీ మింగేసింది. దానిపై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని ఈ ఫ్యాక్టరీ కార్మికసంఘం కోరుతున్నది.

కోటి రూపాయల వ్యయంతో జరిగిన గుంటూరు ఏ.ఐ.సి.సి.

నెహ్రూనగర్ నవంబరు 9

నేటి మధ్యాహ్నంతో ఇక్కడ ముగిసిన ఏ ఐ సి సి. సమావేశానికి కోటి రూపాయలకు పైగా వ్యయమై నట్లు ఇక్కడ తెలుస్తూంది యావత్తు ప్రభుత్వయంత్రాంగాన్ని ఈ మూడురోజులు ఇక్కడ ఒడ్డారు వలంటీర్ల దుస్తుల్లో ఎక్కువమంది పోలీసులను సి ఐ డి లను వినియోగించారు

ఈ సభా సందర్భంలో గుంటూరు నదాదార సమితివారు ప్రధాన కాంక్రీటు ఒక బహిరంగలేఖ వ్రాస్తూ ప్రజలు ఒక వైపున వరదలు ఆర్థిక యిబ్బందులతో అలమటిస్తూంటే మరోవైపున ఇంత అపారధనాన్ని ఒక్క సభకు తగినదిగా వ్యయపరచడం తగునా? అని ప్రశ్నించారు 1921 లో బెజవాడలో జరిగిన ఎ ఐ సి సి కోటి రూపాయల స్వరాజ్య నిధికి పిలుపు యిస్తే గుంటూరులో జరిగిన ఈ ఎ ఐ. సి. సి కోటిరూపాయలు వ్యయపర్చిందనీ అప్పటి దేశభక్తిగాని నిరాడంబరత్వంగాని ప్రజా సేవాభిలాషగాని ధ్యేయకం కావడంలేదనీ మ వినీటివలె డబ్బు బర్చుపెట్టి ఉత్సవ విగ్రహాలను ప్రదర్శించే తీర్థంవలే సభలు జరిగాయనీ పలువురు వ్యాఖ్యానించుతున్నారు. (వి.వి.)

ముద్రిస్తారు

పది లక్షల తపాలా బిళ్ళలు ముద్రించటం జరిగింది.

ఈ తపాలాబిళ్లపై హిందీలో 'దాదానెహ్రూ' అని పై భాగాన వుంటుంది. దిగువ భాగాన 'బాలదినోత్సవం' అని వ్రాయబడి వుంటుంది

గుంటూరు కాలూకా తక్కెళ్ళపాడులో అక్టోబరు 30 31 తేదీల్లో యువకులకు క్రీడా ప్రదర్శనలు జరిగాయి గ్రామ సర్పంచుడు అధ్యక్షునిచే బహుమతులు పంచిపెట్టబడినవి.

మిసిలీలప్రయోగంలో క్యూబా సైనికులకు పూర్తి కంట్రోలు

అమెరికా ప్రభుత్వశాఖ ప్రతినిధి వెల్లడి

వాషింగ్టన్ నవంబరు 9

భూమిమీద నుండి ఆకాశంలో లక్ష్యాన్ని కొట్టే మిసిలీలపై క్యూబా సాయుధబలగాలు పూర్తి అజమాయిషీ కలిగి వున్నాయనీ అమెరికా ప్రభుత్వశాఖ ప్రతినిధి ఒకరు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ మిసిలీలను 1962 క్యూబా సంక్షోభసందర్భంలో సోవియట్ యూనియన్ పంపింది

ఈ ఆయుధాలపై పూర్తియాజమాన్యాన్ని క్యూబా సాయుధబలగాలకు అప్పగించినప్పటికీ కొంతమంది సోవియట్ సాంకేతిక నిపుణులు ఇప్పటికీ క్యూబాలోనే వున్నారనికూడా ఈ ప్రతినిధి చెప్పారు

నేడు న్యూయార్క్ టైమ్సు పత్రిక ప్రకటించిన కాస్ట్రో ఇంటర్వ్యూను ఈ ప్రతినిధి ప్రస్తావించి తమకు అందిన సమాచారంతో ఈ ఇంటర్వ్యూ సమాచారం సరిపోలిందని చెప్పారు

సోవియట్ 1962 లోపంపిన భూమిపైనుండి ఆకాశంలోని లక్ష్యాలను కొట్టే మిసిలీలపై క్యూబా సాయుధ బలగాలే పూర్తి కంట్రోలు కలిగి వున్నాయని క్యూబా ప్రధాని కాస్ట్రో ఈ ఇంటర్వ్యూలో తెలియజేశారు

న్యాయమైన పద్ధతులద్వారా అమెరికా యు-2 గూఢచారి విమాన యానాలను నిరోధించలేని పక్షంలో ఈ యు-2 గూఢచారి విమానాలను కూల్చడానికి క్యూబాపై ఎట్టి ప్రయత్నము చేయలేదని 1962 అక్టోబరులో క్యూబా సంక్షోభ సమయంలో మాత్రం ఒకేఒక యు 2 గూఢచారి విమానాన్ని కూల్చారని ఈ ప్రతినిధి అన్నారు

జటిలమైన ఈ మిసిలీలను ప్రయోగించడంలో క్యూబా సైనికులకు పూర్తి శిక్షణ యిచ్చేవిధిత్తు సోవియట్ సైనిక ప్రవీణులు క్యూబాలోని వివిధ కేంద్రాలలో ఉన్నట్లు ఈ ప్రతినిధి చెప్పారు

సరసమైన ధరలకు ఆహార పదార్థాలు

తిరుపతి సభలో ప్రధాని శ్రీ శాస్త్రి హామీ

తిరుపతి నవంబరు 10

ఆహార పదార్థాలు తదితర నిత్యజీవితావసర వస్తువులు సరసమైన ధరలకు సామాన్య ప్రజలకు అందేటట్టు చూసే బాధ్యతను తన ప్రభుత్వంస్వీకరిస్తున్నదని, ఇందుకుఎట్టుదలతో కృషి చేస్తామని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి నేడిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు

మన ప్రజలకు ఆహారపదార్థాలను తగినంత సరఫరా చేయటం అన్నది అతి ముఖ్యమైన సమస్య అది, దీనిని జాతీయ ప్రాతిపదికపై పరిష్కరిస్తామని ఆయన వివరించారు

ఆహార ధాన్యాల టోకుత్పాదనలు చిల్లర వర్తకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలను పాటించాలని, లేకపోతే వారు తగిన శిక్ష అనుభవించక తప్పదని శ్రీ శాస్త్రి హెచ్చరించారు

పట్నం గోదావరి, కృష్ణా జిల్లా యాదవ మహాసభ శ్రీ కందుల వీరయ్యగారి అధ్యక్షతన ఈ నెల 1 న భీమవరంలో జరిగింది.

"ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ వాయిదాకు ఇక అవకాశం లేదు"

'ప్రావ్దా' స్పష్టీకరణ

మాస్కో నవంబరు 10

అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభను ఇంకెంత మాత్రం వాయిదా వేయడానికి అవకాశంలేదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా" నేడు ఉద్ఘాటించింది

సోవియట్ వైదేశిక నీతిపై 'ప్రావ్దా'లో ప్రచురితమైన వ్యాసాన్ని టాస్ వార్తాసంస్థ నేడు పేర్కొన్నది.

ఐక్యతను పటిష్టపరచడానికి, అభిప్రాయభేదాలను అధిగమించడానికి సోదర పార్టీల మహాసభలు శక్తివంతమైన సాధనాలని 'ప్రావ్దా' వక్కాణించింది

అంతర్జాతీయ కమ్యూనిస్టు కార్మికవర్గ ఉద్యమ ఐక్యతాన్ని విప్లవకారశక్తులన్నింటి సంఘీభావాన్ని పటిష్టపరచటానికి అవసరాన్ని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ఉద్ఘాటిస్తూ వచ్చిందని అవ్యాసంలో స్పష్టం చేశాడు

1957 1960 మాస్కో సమావేశాలు జారీచేసిన డిక్లరేషన్ స్టేట్ మెంటులు ఈ సంఘీభావానికి ప్రాతిపదికగా వుండాలని మార్క్సిజం - లెనినిజం ఎరిపద్ధతిని పాటించాలని అవి పేర్కొన్నాయి

మా పార్టీ తమ కాపాడాలని మిత-అతి అవకాశవాదాలకు వ్యతిరేకంగా రివిజనిజానికి పిడివాదానికి ఒంటెత్తు ధోరణికి వ్యతిరేకంగా అచ్చితమైన పోరాటం సాగించాలని ఆ పత్రాలు రెండు వక్కాణించినవనీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు

ఉత్తర ప్రదేశ్‌లో గోధుమలు లేక పిండి మిల్లుల మూత

లక్నో, నవంబరు 9

దిగుమతైన గోధుమల్ని ఉత్తర ప్రదేశ్‌లోని పిండిమరలకు వెంటనే పంపించే ఏర్పాట్లు చేయవలసి దిగా కోరుతూ ముఖ్య మంత్రి శ్రీమతి సుచేత కృపలాని కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యానికి ఈ వేళ ఒక టెలిగ్రాం పంపించారు

దిగుమతి గోధుమల్ని కేంద్రం తగినన్ని పంపించని కారణంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలోని పిండి మిల్లులు మూసివేయటం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వానికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి

మనీలాలో శ్రీ సుబ్రహ్మణ్యం

మనీలా, నవంబరు 10

ఇక్కడ నిన్న ప్రారంభమైన ఆసియా దూర ప్రాచ్య ఆహార వ్యవసాయ సంస్థ ప్రాంతీయ మహాసభలో భారత ప్రతినిధివరానికి నాయకత్వం వహించడానికి కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడకుచేరారు

ఐరాసలో తిరిగి టిబెట్ సమస్య

చర్చకుతేవాలన్న సూచనను భారత్ బలపరిచవచ్చునట

న్యూఢిల్లీ నవంబరు 9

వచ్చే ఐక్యరాజ్య సమితి సర్వసత్య సమావేశంలో టిబెట్ సమస్యను తిరిగి చర్చకు తేవాలన్న ప్రతిపాదనను భారతదేశం బలపరచవచ్చునని అనుకు టున్నారు

ఈ ప్రతిపాదనను ఎల్‌సల్‌వాడార్ పిలిప్పీన్స్ థైలాండ్ వియత్నాం ప్రవేశపెట్టనున్నాయి

పార్టీకార్యవర్గ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ఏర్పరచు కొన్నవారు ఈ రకమైన ప్రచారాన్నే సాగిస్తున్నారు.

అభివృద్ధి నిరోధకుల ప్రచారం

కృశ్చేవ్ నిష్క్రమణ చైనా అటంబాంబును ప్రేల్చడంతో సోవియట్ యూనియన్ చైనాలు అభిప్రాయభేదాలు తొలగించుకొని ఏకంకాక తప్పదు కాబట్టి సోవియట్ సహాయం ఇక దొరకదేనానికి లభించడంలేదు మనదేశంలోని అభివృద్ధినిరోధకులు ప్రచారంచేస్తూ, ప్రజాభిప్రాయాన్ని మళ్లించడంజరుగుతున్నారని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఇంతవరకు కాము అనుసరిస్తూ వచ్చిన విధానాలనే ఇక ముందుకూడా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సోవియట్ ప్రభుత్వం తప్పక అనుసరిస్తాయని స్పష్టంచేస్తూ సోవియట్ నాయకత్వం ప్రకటనలు జారీచేసింది తమ స్నేహ, సహకార విధానాన్ని ఇక ముందుకూడా అచ్చిరంగా పాటిస్తామని సోవియట్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి హామీ యిచ్చింది ఇలాగే ఇతర ప్రభుత్వాలకు కూడా తగురీతిలో హామీలను సోవియట్ ప్రభుత్వం యిచ్చిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

కార్య విధానాలకు మూల విధానాలకు సంబంధించిన అతి ముఖ్యమైన అంశాలపై ఈ రకమైన విధాన ప్రకటనలు హామీలు అందచేయడంవల్ల కమ్యూనిస్టు పార్టీల, మిత్రదేశాల ఆందోళన చాలవరకు తగ్గిపోయింది.

అయినప్పటికీ నాయకత్వమార్పునుప్రవేశపెట్టిన తీరు, ఎద్దతి సోషలిస్టు ప్రజాస్వామ్య సమస్యను మరొకసారి ముందుకు తీసుకొస్తున్నవి ఈ ఆందోళనపరిధి దవలసిన అగత్యం కలదని ఈ ఉదంతం నిరూపిస్తున్నదని ఆ ప్రకటనలో ఉదహరించారు

దిసెంబరులో బొంబాయిలో జరుగనున్నభారత కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ దేశంలోని కమ్యూనిస్టు ప్రజాతంత్ర ఉద్యమంలో ఒక మైలురాయి వంటిదికాగలదు

భారత ప్రజలు, కార్మికవర్గం కష్టజీవుల విప్లవాసుమలదాలను పరిగణనలోకి తీసుకొని, ప్రపంచ శాంతిని సుస్థిరం చేయడానికి సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించడానికి, కాంగ్రెసుయొక్క ప్రజావ్యతిరేక విధానాలను రూపుమాపడానికి ప్రజాస్వామ్యం, సోషలిజం, సౌభాగ్యాలకు మార్గాన్ని సుగమం చేయడానికి, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంతో సమైక్యత, సంఘీభావాలను పెంపొందించేందుకుసోహదకరమైన వాతావరణాన్ని ఆ మహాసభ రూపొందిస్తుందని జాతీయ సమితి తన ప్రకటనలో ఉద్ఘాటించింది.

గుంటూరు ఎ. ఐ. సి. సి. ఆడంబరత్వానికి, ఆర్భాటానికి పలువురు సభ్యుల అసమ్మతి

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

నెహ్రూనగర్ నవంబరు 8

చర్చలను వింధానమన్న ఆసక్తిలేని వేల కొలది ప్రేక్షకులు గొరవ చేస్తూంటే ప్రశాంతంగాను, శ్రద్ధతోను అత్యంత ప్రధాన విషయాలపై చర్చలు సాగించడం అసాధ్యమనీ అందువే ఇక ముందు ఎ ఐ సి సి సమావేశాలను ఇంత ఆడంబరం, ఆర్భాటం లేకుండా ప్రశాంత పరిస్థిత

గాంధీ స్థూపానికి శాస్త్రిచే శంకుస్థాపన

భారతదేశం అణ్వాయుధాల ఉత్పత్తికి పూనుకోదని విజయవాడ సభలో ఉద్ఘాటన

విజయవాడ నవంబరు 9

అణ్వాయుధాల తయారీకి భారతదేశం పూనుకోదనీ, పైగా ప్రపంచంలో అణ్వాయుధాలనిషేధానికి కృషిచేస్తుందనీ ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి నేడిక్కడ గాంధీస్థూపానికి, లైబ్రరీకి శంకుస్థాపనచేస్తూ పునరుద్ఘాటించారు

చైనా అణుబాంబు పరీక్ష విషయాన్ని ప్రధాని ప్రస్తావించి చైనా బాంబు పేల్చిందనగానే మనంకూడా బాంబుని తయారుచేసుకోవాలని కొందరు అన్నారు కాని గాంధీ జన్మభూమికిచెందిన మనం ఆయన తాత్వికతపై బరికీ విరుద్ధంగా వ్యవహరించడం ఎలా అని అన్నారు

గాంధీజీ తాత్విక చింతనను ఆదరణలో పెట్టడానికి స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ ప్రయత్నించారు శాంతి కోసం విరివిగా కృషి చేయడంద్వారా ప్రపంచంలో చిన్నా పెద్ద మర్షణలను నివారించడానికి ప్రయత్నించడం ద్వారా గాంధీజీ ఆలోచనలను నెహ్రూ ఆచరణలో పెట్టారు

గాంధీజీని మనం మర్చిపోవటం లేదు గాని, మన కెదురయిన సమస్యలను సంకుచిత దృష్టితో చూస్తూ గాంధీజీ ఏ ఉన్నత ఆశయాలకోసం జీవించారో మరచిపోరాదో అనే విషయాన్ని మర్చిపోతున్నాం.

గాంధీజీ తన జీవితకాలమంతా, శాంతి, అహింస, జాతీయ ఐక్యత, సమగ్ర మత సామరస్యం గురించి బోధించారు అందువల్ల గాంధీజీ ఎట్ల విశ్వాసం పున్నవారు శాంతి, మత సామరస్యం జాతీయ సమగ్రత కోసం జనిచేయాలి

విజయవాడలో సంజీవరెడ్డి విగ్రహావిష్కరణ

విజయవాడ నవంబరు 9

విజయవాడ గాంధీనగర్ కూడలిలో నిర్మించిన కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కాంస్యవిగ్రహాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటిసాయంత్రంఆవిష్కరించారు

దేశభక్తి ప్రజాసేవంపట్ల శ్రద్ధ విషయంలో సంజీవరెడ్డిని ఆంధ్ర ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ కామరాజ్ ఈ సందర్భంలో మాట్లాడుతూ అన్నారు

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి రాష్ట్రముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్ప ఈ ఉత్సవానికి హాజరయ్యారు

స్వతంత్ర పోరాటంలో ఆంధ్ర ప్రజలు ప్రదర్శించిన త్యాగపటిమ అసమానమైనదని కామరాజ్ అన్నారు నూతన భారతదేశ నిర్మాణంలో కూడా ఆంధ్ర ప్రజలు అదే దీక్ష ప్రదర్శించాలని కోరారు

యస్ యస్ పి, నాయకుల అరెస్టు

సంజీవరెడ్డి కంచువిగ్రహ ఆవిష్కరణ సందర్భంలో అసమ్మతి తెలిపినందుకు ఈరోజు ఉదయం 5 గంటలకు శ్రీయుతులు తొన్నలగడ్డ రామలింగయ్య, తుమ్మలచౌదరి దాక్షర్ దారపు లక్ష్మణరావు, కె వి రామచంద్రరావు మరి 10 మంది కార్యకర్తలను అరెస్టు చేశారు సాయంకాలం మరికొంతమంది కార్యకర్తలు తమ పార్టీ నాయకులతో ఖరసన తెలుపగా వారుగురిని అరెస్టు చేశారు

కాంగ్రెస్ నిబంధనావళికి సవరణలు

ఎ. ఐ. సి సి ఆమోదం

నెహ్రూనగర్ నవంబరు 9

ఏ ఐ సి సి కి పార్టీ నియోజకవర్గం ప్రతినిధిని పంపించడానికై దాని కుండవలసిన అర్హతలను నిర్ణయిస్తూ కాంగ్రెసు పార్టీ నిబంధనావళికి ఏ ఐ సి సి సవరణను ఆమోదించింది

శ్రీ ఎస్ కె పాటిల్ ప్రతిపాదించిన ఈ సవరణప్రకారం ఏ. ఐ సి సి కి ప్రతినిధిని పంపాలంటే ఆ నియోజకవర్గంలో కనీసం 50 మంది యాక్టివ్ సభ్యులుండాలి

ఈ రోజు సమావేశ సందర్భంలో పెండాలులోనికి సభ్యులను ఆహ్వానించలేదు కాబట్టి ఈ సవరణనుకూడా నిరాకరించారు

కాంగ్రెస్ కార్యవర్గంలో మూడింట ఒక భాగం దామాషా పద్ధతిలో ఎన్నిక కావాలనే సవరణనుకూడా నిరాకరించారు

ఈ సవరణవల్ల కార్యవర్గ స్వరూపం "హాస్యాస్పదం గా తయారవుతుందని శ్రీ పాటిల్ అన్నారు

దుర్గాపూరులో ఏ.ఐ.సి.సి. జనాంతిక సమావేశం

జరపాలని 140 మంది ఏ ఐ సి. సి. సభ్యులు శ్రీ కామరాజ్‌కు విజ్ఞప్తి ?

నెహ్రూనగర్ నవంబరు 8

దుర్గాపూర్‌లో జరగబోయే కాంగ్రెసు మహాసభ సందర్భంలో అంతర్జాతీయ వ్యవహారాలపై మరొకమారు సవ్యంగానూ, నిర్మొహమాటంగానూ చర్చలు జరపటానికి వీలుగా ఒక రోజు జనాంతిక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సుమారు 140 మంది ఏ. ఐ సి సి సభ్యులు నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజుకు విజ్ఞప్తి చేశారు.

దుర్గాపూరులో రాబోవు జనవరిలో కాంగ్రెస్ మహాసభ జరగబోతూవుంది.

ఈ విజ్ఞప్తి పత్రంపై శ్రీ కె డి మాళవీయ శ్రీ ఎస్ ఎన్ మిశ్రా శ్రీ ఎం ఎన్ గురుపాదస్వామి శ్రీ ఏ. ఆర్ చక్రవర్తి, శ్రీ మహావీరత్యాగి మొదలగు ప్రభృతులు సంతకాలు చేశారు

కామరాజ్‌తో త్రిపాఠీ చర్చలు

నెహ్రూనగర్, నవంబరు 9

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె త్రిపాఠీ శ్రీ ఉపాధ్యక్షులు అలురాయ్ శాస్త్రిలు కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నాడార్‌ను విడివిడిగా కలుసుకుని మాట్లాడారు

రాష్ట్రకాంగ్రెస్ నిర్మాణ వ్యవహారాలను గురించి ముఖ్యంగా రాష్ట్రపార్లమెంటరీబోర్డు ఏర్పాటు అవసరాన్ని గురించి మాట్లాడారు

అణ్వస్త్ర పరీక్షలు ఎవరు జరిపినా ఆందోళనకరమే

చౌ ఎన్ లై లేఖకు అఫ్ఘన్ ప్రధాని సమాధానం

కాబూల్ నవంబరు 9

అణ్వస్త్ర పరీక్షలు ఎక్కడ ఎవరు జరిపినా ఆందోళనకరమనేది అఫ్ఘనిస్తాన్ వైఖరి అని అఫ్ఘన్ ప్రధాని జనాబ్ మహమ్మద్ యూసఫ్ చైనా ప్రధాని చౌ-ఎన్-లై లేఖకు ఇచ్చినపంపిన సమాధానంలో ఉద్ఘాటించారు.

అణ్వస్త్ర విసర్జన "సంపూర్ణంగానూ, పార్శ్వికంగానూ జరగాలనే వైఖరిని కూడా యూసఫ్ పునరుద్ఘాటించారు

చైనా ప్రథమ అణుబాంబు పాటవపరీక్షను గురించిన వార్తను విన్నతరువాత, ఇకముందు చైనా నాయకులు శాస్త్రజ్ఞులు అణుశక్తి విశాలతియుత ప్రయోజనాలకు మానవ విజ్ఞానపు విస్తరణకు వినియోగిస్తారని తాము ఆశిస్తున్నామని అన్నారు.

ప్రపంచ శాంతికి ఏర్పడిన ప్రమాదాలను తొలగించేందుకు ఉద్దేశించిన ప్రతిపాదనలను తమ దేశం సమర్థిస్తున్నదనీ. అణుబాంబుల సంపూర్ణ నిషేధం అణుబాంబుల నిర్మూలనను గూర్చి చర్చించేందుకు ప్రపంచ రాజ్యాధినేతల సమావేశం జరగాలనే చైనా ప్రతిపాదన పరిశీలింప తగదేనని అఫ్ఘన్ ప్రధాని ఈ లేఖలో చెప్పారు

ఉపాధ్యాయ నాయకులు శ్రీ డి. సి. శర్మ ఆంధ్రప్రదేశ్ పర్యటన

విజయవాడ, నవంబరు 9

ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ ఏ శ్రీరామమూర్తి ఎం. ఎల్ ఏ ఇలా వ్రాస్తున్నారు:

"అఖిలభారత విద్యాసంఘాల సమాఖ్య అధ్యక్షులు శ్రీ దివాన్‌చంద్‌శర్మ గుంటూరు ఎ. ఐ సి సి. సభలకు వచ్చారు వీరు పంజాబ్ విశ్వవిద్యాలయంలో ఆంగ్లభాషా ప్రాధ్యాపకులుగా పనిచేశారు ఇప్పుడువిశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యులుగా వున్నారు. ప్రస్తుతము పార్లమెంటు సభ్యులుకూడా ఉపాధ్యాయ విద్యాసమస్యలపై వీరు అనేకసార్లు విదేశీ పర్యటన గావించారు

ఆంధ్ర ప్రదేశ్ టీచర్సు యూనియన్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని మన రాష్ట్రంలో వీరి క్రింది విధంగా పర్యటించుట కంగీకరించారు

నవంబరు 10 వ తేదీ సాయంత్రం గుడివాడ
" 11 వ తేదీ " గుంటూరు
" 12 వ తేదీ " ఏలూరు
" 13 వ తేదీ " విజయవాడ

వారికి తీరిక లేనందున మిగతా పోట్లకు రాలేక పోతున్నారు

పై సభలలో ప్రాథమిక మాధ్యమిక, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థిమానులు విరివిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను "

తిరుచిరాపల్లిలో తుఫాను

తిరుచిరాపల్లి నవంబరు 8

మద్రాసు రాష్ట్రంలోని తిరుచిరాపల్లిలో తుఫానుగాలులు ప్రచండంగా వీచిన కారణంగా నేడిక్కడకు 40 మైళ్ళ దూరంలో గల పళ్ళిపాలెంతోట్ గ్రామంలోని సుమారు వంద పాకలపై కప్పులు ఎగిరిపోయాయని ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి

తిరుచి పట్టణం చుట్టు పట్ల గల ఆరటి తోటలు పూర్తిగా పాడయ్యాయి

హోస్పేటలోనే ఉక్కు ఫ్యాక్టరీ

హోస్పేట నవంబరు 9

హోస్పేటలో ఉక్కు ఫ్యాక్టరీని, మంగుళూరులో ఎరువుల ఫ్యాక్టరీని స్థాపిస్తారని మైసూరు పరిశ్రమల మంత్రి శ్రీ మల్లప్ప వెల్లడించారు

లఘు పరిశ్రమల వర్గాను సంస్థ నూతన విధానానికి నవంబరు 7 న ప్రారంభోత్సవం చేస్తూ ఇలా అన్నారు:

విదేశీ సహకారంతో తుంగభద్ర-స్టీల్ ప్రాజెక్టు సంస్థ విస్తరి ఎదుకుతుంది, కరావతి ప్రాజెక్టు సుండి ఎమ్యార్వ్ కి ఆహారంగా వస్తుంది

లఘుపరిశ్రమల వర్గ మైసూరు సంస్థ బళారిజిల్లాలో సరే చేసి 20 ఎకరాలను వెంకోల్పాలని సూచించింది "

మన ప్రాంతాల పరిశీలనకు డచ్చి నిపుణులు

జనవరి 3 వ వారంలో వచ్చే అవకాశం

హైదరాబాద్, నవంబరు 9

మురుగునీటి పారుదల సౌకర్యాలు లేనందున కృష్ణా గుంటూరు పశ్చిమ గోదావరి జిల్లాలలో ప్రవహిస్తున్న చిన్న నదులు ఏర్పు పొంగి ఏటా వేలాది ఎకరాలను ముంచివేసి విపరీత నష్టాన్ని కలుగజేస్తున్న ప్రాంతాలను పరిశీలన జరిపి వరద నివారణ చర్యలను సూచించేందుకు నియమించిన కమిటీలో ఉండే డచ్చి నిపుణులు జనవరి మూడవ వారంలో ఇక్కడకు రానున్నట్లు తెలుస్తున్నది

ఈ ఏర్పు నదులలో ప్రవహించే వరద నీటికి సంబంధించిన లెక్కలు వగైరా లేకపోతే తాము భారతదేశం రావటంవల్ల ఉపయోగం లేదని డచ్చి నిపుణులు చెప్పినట్లుకూడా తెలుస్తున్నది.

మురుగుపారుదల పథకాల విషయంలో డచ్చి నిపుణులు మంచి అనుభవజ్ఞులయినా, ఈ పథకాలను రూపొందించడానికి అనేక వివరాలు కావాలని తెలిపారు

వరద పారుదలకు సంబంధించిన వివరాలు లేకపోతే తాము వచ్చి విస్తృతమైనపని స్పష్టం చేశారట

అణువిస్ఫోటనం పరీక్షలు

ఆపాలని ఆఫ్రో ఆసియా దేశాల విజ్ఞప్తి

కైరో నవంబరు 9

అణువిస్ఫోటనం పరీక్షలు ఆపాలని ఆఫ్రో ఆసియా దేశాల సంస్థ ఈ రోజు ఒక తీర్మానం చేసింది

ఈ తీర్మానం ప్రకారం అణువిస్ఫోటనం పరీక్షలు ఆపాలని ఆఫ్రో ఆసియా దేశాల సంస్థ ఐక్యరాజ్యసమితి సర్వప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేస్తుంది

ఈ తీర్మానం ఆఫ్రో ఆసియా దేశాల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమోదించబడింది

ప.గో. జిల్లా కమ్యూనిస్టు మహాసభ ప్రారంభం

అన్ని తాలూకాల నుండి 190 మంది ప్రతినిధుల హాజరు

భీమవరం నవంబరు 9

పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ మొన్నటి నుండి భీమవరం తాలూకా ఎండగండిలో ప్రారంభమయింది

అన్ని తాలూకాలనుండి 190 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొంటున్నారు

మహాసభ సందర్భంలో ఎర్రగుండి గ్రామాన్ని అరుణపతాకాలతో గోతాయు మానంగా అలంకరించారు.

మహాసభ జరిగే ఆవరణ గేటుకు అమర వీరుడు మృత్యుంజయుడు పేరు పెట్టారు గ్రామంలోని అన్నిపార్టీలు తరగతుల ప్రజలు ఎర్రజెండాలు తోరణాలతో నొక్కర్యాలు కిల్కిచరో ప్రత్యేకశ్రద్ధతీసుకున్నారు

మహాసభ కార్యక్రమ నిర్వహణకు శ్రీయుతులు కడుపు రుద్రుడు కోడ్రిపు సుబ్బారావు ఐ ఎన్ రాజు లతో అధ్యక్షవర్గాన్ని ఎన్నుకున్నారు

మహాసభ ప్రారంభంకావడానికి ముందు జిలా రైతునాయకులు శ్రీ ఇందుమూరి సుబ్బరాజు అరుణపతాకాన్ని ఆవిష్కరించారు

తొలుత కామ్రేడ్ తోరే గ్రోత్వాల్ బెంజిమిన్ దేవన్, బొగ్గియాటి తదితరులు మృతికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ మహాసభ తీర్మానం చేసింది

రాష్ట్ర కార్యదర్శివర్గ పక్షాన శ్రీ సంకు అప్పారావుగారు పార్టీ ముఖ్యాంశాల కార్యక్రమాన్ని వివరించారు

జిలా పార్టీ కార్యదర్శి శ్రీ యమ్ వి యస్ కవర్తీ ఆ తర్వాతనే కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన సిద్ధాంత ఎత్తుగడలపై జాతీయ సమితి రిపోర్టును వివరించారు ఈ రెండు అంశాలపైన జరిగిన చర్చలో 30 మంది ప్రతినిధులు మాట్లాడారు కొన్నివవరణలతో ముగిసాయిదా కార్యక్రమాన్ని ఆమోదించారు.

రేపు జిల్లా రాజకీయ నిర్మాణ విషయాల మీద చర్చజరుగుతుంది

10 వ తేదీరాత్రి బహిరంగసభ జరుగుతుంది.

ఆఫ్రికన్ మృతవీరులకు జోహార్లర్పించినందుకు వెల్లోడి ప్రభుత్వం అక్కసు

ప్రిటోరియా నవంబరు 9

దక్షిణాఫ్రికాలో ముగుసు రాజకీయ నాయకులను ఉరితీసినందుకు ఐక్యరాజ్య సమితి వలస తత్వం జాతీయ విముక్తి కమిటీల ఒక విముక్త పాటు మొత్తాన్ని పాటించినందుకు విమర్శిస్తూ దక్షిణాఫ్రికా విదేశాంగశాఖ మంత్రి డా హిల్‌గార్డ్ ముల్లర్ నేడొక ప్రకటన చేశారు

అంతర్జాతీయ నైతిక సూత్రాలకు తూర్పు విరుద్ధమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు

కేప్‌టౌన్‌లో అరెస్టులు

కమ్యూనిజం వ్యాప్తికి కృషిచేస్తున్నారనే ఆరోపణపై నేడు ఇద్దరు యువకులను, ఒక యువతిని దక్షిణాఫ్రికా ప్రభుత్వం అరెస్టు చేసింది.

ఆఫ్రికా నాయకుల ఉపన్యాసకు మొరాకో నిరసన

గత వారంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆఫ్రికా జాతీయ విముక్తి నాయకులను ఉరితీయటాన్ని ఖండిస్తూ మొరాకో ప్రభుత్వం భద్రతామండలి అధ్యక్షులు అల్లాయ్‌స్టీవెన్‌సన్‌కు జాబు వ్రాసింది దక్షిణాఫ్రికా ప్రభుత్వ దర్యాంతి భద్రతకు భంగకరం అని మొరాకో ప్రభుత్వం తనలేఖలో పేర్కొన్నది.

నాగార్జునసాగర్ వద్ద బ్రిడ్జి కూలి పోవడానికి కారణం

డామ్ దిగువన మరీసమీపంలో నిర్మించటమే నని వెంకట్రామన్ కమిటీ వెల్లడి

మెట్టూరు, తుంగభద్ర డామ్‌ల వద్దకూడా గతంలో ఇలాగే జరిగిందని విమర్శ

హైదరాబాద్ నవంబర్ 9

డామ్‌లకు దిగువన నిర్మించిన వంతెనలు కొట్టుకుపోవడం కొత్త కాదనీ, అనేక సందర్భాలలో ఇటువంటి ఘటనలే జరిగాయని ఇటీవల వచ్చిన వరద కారణంగా నాగార్జునసాగర్ వద్ద గల వంతెన కొట్టుకు పోయిన విషయమై పరిశీలన జరిపిన వెంకట్రామన్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది నాగార్జునసాగర్ డామ్ దిగువన మరీ దగ్గరగా వంతెన నిర్మించటం వల్ల ఉధృతమయిన వరదతాకిడి తగిలి వంతెన కూలిపోయిందని పేర్కొన్నది.

మెట్టూరు డామ్ దిగువన కట్టిన వంతెన కూడా ఇదే విధంగా వరదకు కొట్టుకు పోయిందని కమిటీ తెలియజేసింది తుంగభద్రపై కట్టిన వంతెన కూడా ఇలాగే పూర్తిగా కొట్టుకు పోయింది అందువల్ల డామ్‌ల దిగువన నిర్మించే వంతెనల విషయంలో దేనాని కంతటికీ ఒక రకమయిన నిర్దిష్ట విధానాన్ని రూపొందించేందుకు దృష్టిని కేంద్రీకరించాలని కమిటీ కోరింది నాగార్జునసాగర్ వద్ద వంతెన కొట్టుకుపోవడానికి కారణాల పరిశీలనతోపాటు ఇదికూడా అవసరమని చెప్పింది.

ఎన్నడూ రానంత ఎక్కువగా వరద వచ్చినందున, తాత్కాలికంగా డామ్ పూర్తయ్యే వరకేనని ఈ వంతెనను నిర్మించినందున వంతెన కొట్టుకుపోయిందనేది సంతృప్తికరమైన సంజాయిషీ కాదని కమిటీ భావించింది. ఎంత తాత్కాలికమయినా డామ్ పూర్తయ్యే వరకు వంతెన వుండాల్సిన అవసరం గలదని స్పష్టం చేసింది

ఈ వంతెన డామ్ దిగువన మరీ దగ్గరగా కట్టడంవల్ల వరదతాకిడి మరీ ఎక్కువగావుంది ఇదే వంతెన కూలడానికి ప్రధాన కారణమని కమిటీ భావించింది వంతెన డామ్‌కు మరికొంత దూరంగా వుండవలసిందని పేర్కొన్నది

హిరాకుడ్ డామ్‌విషయంలో డామ్ దిగువ నిర్మించిన వంతెన 10 మైళ్ళు దూరంగా కట్టిన కారణంగా రవాణా ఇబ్బందులు పెరిగి డామ్ నిర్మాణానికి 4 కోట్లు వ్యయం పెరిగిన సంగతిని స్థానిక యింజనీర్లు దృష్టిలోవుంచుకొని ఈ వనిచేసినట్లు కమిటీ పేర్కొన్నది.

కమిటీ యింకా ఈ దిగువ విషయాలు తెలిపింది.

డామ్ నిర్మాణం ప్రారంభానికిముందే ఆ గట్టునుండి ఈ గట్టుకు, ఈవలనుండి అవలకు రవాణాకుమారం అవసరం ఎందువల్ల ముందుగా వంతెన నిర్మించవలసివుంటుంది

డాము నిర్మాణస్థలం నమూనా నిర్దిష్టంగా తయారు కాకముందే వంతెన పని ప్రారంభం కావలసి వస్తుంది. డాము నమూనా, స్థల నిర్దిష్ట నిర్ణయం అన్నీ జరిగేదాకా ఆగలంటే పని ఆలస్యం అవుతుంది ఈ కారణాలన్నింటివల్ల ఇటువంటి వంతెనల నిర్మాణంలో ఇంజనీర్లు పడు ఇబ్బందులకు గురి కావలసి వస్తుంది. అందువల్ల ఈ విషయంలో ఒక నిర్దిష్ట విధానం అవసరం అని కమిటీ తెలిపింది

నాగభూమి శాంతి సంప్రదింపులు

రేపు చెడమాలో పునఃప్రారంభం

కోహిమా, నవంబరు 9

'తమ ఆయుధాలు ఒప్పగించారో' అని అజ్ఞాత నాగానాయకులకు నాగభూమి శాంతి సంఘం మూడింటిన ప్రతిపాదనపై అజ్ఞాత నాగనాయకుల ప్రతినిధివర్గం తమ అభిప్రాయాలను నాగభూమి శాంతి సంఘానికి అందజేయనున్నట్లు వారివద్దనుండి తమకు వర్తమానం అందిందని శాంతి సంఘ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు

నాగభూమి శాంతి సంప్రదింపుల సంఘం సభ్యుడు, అస్సాం ముఖ్యమంత్రి బన శ్రీ బి పి చాలిహా రేపు ఉదయం ఇక్కడకు రానున్నారని భావించబడుతున్నది.

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ పై డి గుణదేవియా ఈ రోజు సాయంత్రం ఇక్కడకు చేరుకున్నారు.

అజ్ఞాత నాగనాయకుల ప్రతినిధివర్గానికి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధివర్గానికి మధ్య తిరిగి రేపు మధ్యాహ్నం చెడమా గ్రామంలో శాంతి సంప్రదింపులు ప్రారంభమవుతాయి

నాగాలాండ్ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

నిష్పక్షపాతం

1962 రాజ్యాంగబద్ధం అధ్యక్షునికి అధిక అధికారాలిచ్చింది. అంతకంటె ఉదారంగా వుండే రాజ్యాంగం ఈ మాట ఏర్పరచవచ్చునని జాతీయ రాష్ట్రీయ కాపనసభలో బలమైన ప్రతిపక్షం ఏర్పడుతుందనీ భావించబడుతోంది.

ఇప్పుడెన్నుకొంటున్న 60 పేలమంది మార్చిలో అధ్యక్షుణ్ణి మే జూన్‌లలో జాతీయ రాష్ట్రీయ కాపనసభల్ని ఎన్నుకొంటారు.

ఈ ఎన్నికలకూ అధ్యక్షుని ఎన్నికలకూ మధ్య వ్యవధి అయిదు నెలలు వుండడంచేత ఇప్పటి స్థితిపిట్టి ఫలితాలు చెప్పడం సులభం కాదు ఈలోపున ఎన్నికయ్యేవారైన అరగవచ్చు

పైగా స్వతంత్రులుగా ఎన్నుకొనబడినవారి సంఖ్య విశేషంగా వుండడంచేత కూడా ఫలితాలు చెప్పడం కష్టం ఉరయవకలూ కూడ తమ టిక్కెట్టు యివ్వకుండా నిలిపిన అభ్యర్థుల సంఖ్య ఎక్కువగానే వుంది.

పక్కన పాకిస్తాన్‌లో దొంగ వోటూ దౌర్జన్యవర్యలూ ధారాళంగా పాగాయి మొత్తం 15 మంది దగ్గిపోయారు, 810మంది గాయపడ్డారు. రౌడీలూ తుపాకులూ అసలు వోటర్లను రాకు దాకొట్టి దొంగ వోటర్లచేత వోట్లు వేయించడం దాలచోట్ల జరిగింది. ఈ గందరగోళం ఫలితంగా అనేకచోట్ల తిరిగి ఎన్నికలు జరపాలని అడేలాలు ఇవ్వబడినాయి

అవినీతికి మూలం ఆయూబ్ ఖాన్

శ్రీమతి ఫాతిమాజిన్నా విమర్శ

కరాచీ నవంబరు 9

పాకిస్తాన్ అధ్యక్షపదవికి పోటీచేస్తున్న శ్రీమతి ఫాతిమాజిన్నా నేడొక ప్రకటనచేస్తూ పాకిస్తాన్‌లో నేడు ప్రబలంగా కనిపిస్తున్న అవినీతికంతకూ మూలం అయూబ్‌ఖానే అని అతి తీవ్రంగా విమర్శించారు

1958 లో తమ అధికారం చేజిక్కుకొన్నాక అంతకు ముందు ఎనిమిదేళ్ళ మంచీ ఆ ప్రయత్నంలో వున్నాడనీ, ఆ సన్నాహంలో అధికార దుర్వినియోగమూ అపరిమిత ధనాశా గలవారిని గద్దె నెక్కిస్తూ వచ్చాడనీ విమర్శించాడు.

సంయుక్త ప్రతిపక్షం అభ్యర్థులకు వోటు చేయవలసిందిగా ఆమె తూర్పు పాకిస్తాన్ వోటర్లకు తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

10 వ తేదీ నుంచి తూర్పు పాకిస్తాను ఎలక్టరల్ కాలేజీకి 40 వేల మంది ప్రతినిధులను ఎన్నుకోవడం జరగబోతున్నది.

అధ్యక్షుడు అయూబ్‌ఖాను తూర్పు పాకిస్తాన్‌లో ఎన్నికల వ్యవహారాన్ని ముగించుకొన్నాడు అయన తన పురస్కారాలలో శ్రీమతి జిన్నాను ముసలివగ్గు అనీ బాధ్యతలు తెలియనిదనీ దేశ శత్రువులతో చేరిపోయి దనీ నిందించాడు

ఆయన మిందలకు సమాధానం ఇస్తూ అయూబ్‌ఖాను సైన్యాధ్యక్షపదవి తీసుకొన్నప్పటినుంచి పాకిస్తాన్ నియంత కావాలనే కాంక్షతో పనిచేస్తున్నాడని ఆయన మాటలే చెప్పుకున్నాయి అన్నారు.

పాకిస్తాన్‌లో సాహసిక నైతిక జీవితాన్ని భగ్నంచేసే నైతిక విలువలను అయూబ్‌ఖాన్ నిర్మూలించాడు అన్నిరకాల అవినీతులను ప్రవేశ పెట్టడంలో ఆయనదే బాధ్యత

"స్వప్రయోజనపరులు దేశాన్ని అస్తవ్యస్తం చేశారు దోచేశారు, స్వలాభంకోసం దేశాన్ని అమ్మేయడానికి సిద్ధపడ్డాడు. అలా చేయడం తమ జన్మ హక్కుగా వ్యవహరిస్తున్నారు. ఈ దేశం తమదనీ వారి పూర్వం పాకిస్తాన్ నిర్మాణానికి కృషి చేసిన వారంతా పాకిస్తాన్ శత్రువులని వారి వి ద "

జనరల్ ఆయూబ్ సైనిక పదవీ విరమణ

కరాచీ నవంబరు 9

పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డు మార్షల్ మహమ్మద్ ఆయూబ్‌ఖాన్ 1960 ఫిబ్రవరి 16 నుంచి సైనికోద్యోగాన్ని విరమించుకొని రిటైర్ అయినట్లు పాకిస్తాన్ రక్షణశాఖ ప్రత్యేక గెజట్ ప్రకటనను నిన్న వచ్చింది. ఆ గెజట్‌పై అక్టోబరు 20, 1964 తేదీవుంది.

ఇంత ఆలస్యంగా ఆ ప్రకటన ఎందుకు జరపవలసి వచ్చిందో గెజట్‌లోలేదు

పాకిస్తాన్ అధ్యక్షుడు జీతం వచ్చే వుద్యోగంలో వుండరాదనే రాజ్యాంగ నియమాన్ని తాను పాటిస్తున్నట్లు కనబరచడానికే ఈ ప్రకటన చేయబడిందని ప్రతి పక్షీయులు చెప్తున్నారు.

ప్రధానికి తపాలాశాఖ ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ సిబ్బంది మెమోరాండం

ప్రధానమంత్రి హామీ

గుంటూరు నవంబరు 9

ప్రధానమంత్రి శాస్త్రికి నేడిక్కడ తంతితపాలాశాఖ ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ ఉద్యోగులు ఒక మెమోరాండం సమర్పించారు

ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ ఉద్యోగులకు కనీస జీతం రు 24 లు మాత్రమేనని వారు చాలా విక్షుబ్ధ పరిస్థితి అనుభవిస్తున్నారని తంతితపాలా యూనియన్ నాయకులు శ్రీ శాస్త్రికి విన్నవించారు

ఉద్యోగుల కోర్కెలు

1 ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ అధికార్లకు కనీసం జీతం రు 50 లు ఇవ్వాలి 10 వ త్రైపాక్షిక సమావేశంలో ఆమోదించిన అక్రాయిడ్ సిద్ధాంతాన్ని రెండవ పేకమీషన్ అంగీకరించిన జీవనాధి మెహతా సూచనలు దృష్టిలో వుంచుకొని ఒక కుటుంబం బ్రతకాలంటే కనీసజీతం రు 80 లు ఉండాలని 1957 లో నిర్ణయించారని, రెండవ పేకమీషన్ నిర్ణయంప్రకారం 5 గంటలుపనిచేస్తున్న ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ ఉద్యోగులకు రు 50 లు ఇవ్వాలని వీరు కోరారు

2 ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ ఉద్యోగులను పార్టుటైమ్ ఉద్యోగులుగా పరిగణించారు

3 వీరికి దుస్తులు ఇవ్వాలి ఇలా పోస్టల్ దుస్తులు లేని కారణంగా హైదరాబాదు ఎల మంచిలి మున్నగుచోట్ల వీరిని తపాలా ఉద్యోగులుగా గుర్తించక అరెస్టు చేయడం జరిగిందని తెలియజేశారు.

4 రాజన్ కమిటీ సిఫారసుల ప్రకారం వీరికి జీతంమీద వారాంతం కలవు మంజూరు చేయాలని కోరారు

5 రాజన్ కమిటీ సిఫారసుల ప్రకారం ప్రభుత్వ కాలంలో వచ్చిన కోరికలో నూటికి పదవంతులు వీరికి శేషాయింపులాలి ఒక సంవత్సరం పనిచేసిన ప్రతి ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ ఉద్యోగినీ గుర్తిస్తూ వీరికుకు హాజరు కావిన్వాలనికోరారు

6 ఓవర్ టైము అలవెన్సు ఇవ్వాలి

7 8 గంటలు పనిచేస్తున్న ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ క్యాడర్లకు మెసెంజర్లకు కనీస వేతనం రు 42 ఇవ్వాలి.

8. ఉత్తరాల బట్వాడా కూడా నిర్వహిస్తున్న గ్రామం పోస్టుమాస్టర్లకు పనిని బట్టి బట్వాడా అలవెన్సు ఇవ్వాలి ఈ అలవెన్సు 82 అక్టోబరు 25 ఎండి కాక ది. 1-7-59 నుండి ఇవ్వాలి.

9 ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ ఉద్యోగులకు వదనివిరమణ సందర్భంలో గ్రాట్యుటీ ఇవ్వాలి

10. ఎస్. ఎస్. ఏ టి. ఇలో ఇదివరకు సంఘం ఎక్స్ట్రాడిపార్టుమెంటల్ ఉద్యోగుల సంఘాన్ని గుర్తించారు

ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ ఉద్యోగుల ఇక్కట్లను గురించి యూనియన్ ప్రతినిధులు ఎన్నిసార్లు కనీసం రు 24 కనీసవేతనం ఇస్తున్నారని విన్నవించినా ఇంత స్వల్పజీతమా' అని ప్రధాని ఆశ్చర్యపోయారు. ప్రతినిధులు ఇచ్చిన మెమోరాండాన్ని సావధానంగా చదివి కోర్కెలు తీర్చడానికి తమకు శక్తివుదన లేకుండా కృషి చేస్తానని హామీయిచ్చారు శ్రీ యు కుటుంబరావు, పుచుపోత్తురాజు (గుంటూరు) యం కాదర్ హుసేన్ (నెల్లూరు) శ్రీ యస్ వి యస్, వర్మ (విజయవాడ) యూ వి యస్ ప్రతినిధులు ప్రధానివద్దకు వెళ్ళారు.

అఖిలభారత తంతితపాలాసంఘ అధ్యక్షుడు పారం ఎక్స్ట్రాడిపార్టుమెంటల్ ఉద్యోగుల కోర్కెల దినోత్సవం నిన్న ఇక్కడ శ్రీ పై శ్రీరాములు అధ్యక్షతన జరిగింది గుంటూరు జిల్లా లోని ఎక్స్ట్రాడిపార్టుమెంటల్ ఉద్యోగులు 5 వ దల మందికి పైగా ఈ సభకు హాజరైనారు

సభలో శ్రీయుతులు యం కాదర్‌హుసేన్, ఎ. పుచుపాత్రురాజు ఎ రామమూర్తి పట్టా

రేడియో

గురువారం, నవంబరు 12

శ 1886 ★ కార్తీక 21

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు; 6-40 అం వా 6-45 దోమా వెంకటస్వామి గుప్తగారి కనకదురా సుప్రభాతమ్ 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె వా 7-15 చతురంగం 7-30 వేణువు 8-00 అ వా 8-15 ప్రాంజలి 8-30 పం వి రమణమూర్తి 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-30 వాద్య సంగీతం 11-40 మా॥ పాఠశాలలకు 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికులకు - హై రిలే 1-00 వేణువు 1-30 లలిత సంగీతం 1-40 హిం వా 1-50 తె వా 2-00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా 6-15 ప్రస్తుతాంశం హైరి 6-20 గ్రామస్థులకు - బాణాల్య జముకుల కథ 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు 7 30 ఫిల్మ్‌సంగీతం 7 40 మ రిలే 8-30 రేడియో న్యూస్ రీల్ 8-45 లలిత సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం వా: 9-15 ఆంగ్ల మున 9-25 విరామసంగీతం 9-30 ధి రిలే 10-00 సంగీత రూపకముల నుండి పాటలు 10-30 అం. వా, 10-35 సమాప్తి - జన గణ మన

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం వా: 6-45 వి. రిలే; 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా; 7-15 సంకీర్తనం; 7-30 నాదస్వరం; 7-45 సంగీత శకుణ 8-0 అం వా: 8-15 వి. రిలే; 8-30 వి వలె 9 00 సమాప్తి

మధ్యాహ్నం: 11-45 వి. రిలే; 12 15 హై వి వలె; 12-30 కార్మికులకు - యక్ష ప్రశ్నలు; 1-00 శ్రీలకు - ఉర్దూ 1-30 చిత్ర గీతము; 1-40 హిం వా: 1-50 తె వా 2-00 వాతావరణ నూదన సుగం సంగీత్; 2-10 ఉ. వా: 2-20 వేణువు 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా 6-15 ప్రస్తుతాంశం; 6-20 హై వి వలె; 7-00 తె వా: 7-15 హై వి. వలె 7-45 మ. రిలే; 8-30 రేడియో న్యూస్ రీల్; 8 45 వి ఎస్ పట్వర్ధన్; 8-55 ప్రస్తుతాంశం 9-00 అం వా 9-15 ఉ వా: 9-30 ధి రిలే; 10-00 ఖయాల్; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన

హైద్రాబాద్ - బి

కడప

265.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6 30 హై ఎ వలె; 7 45 సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

8-00 హై ఎ. వలె 9-00 సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నము: 11-40 హై ఎ వలె 12-15 యెంకోపాటలు 12-30 హై ఎ వలె 1-00 పి పూర్ణచంద్రరావు 1 30 హై ఎ వలె 2 10 వయోలిన్ ద్వయం 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 హై ఎ. వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె వా 7-15 గ్రామస్థులకు 7-30 క్రీడారంగ సమీక్ష 7-40 విరామ సంగీతం 7-45 హై ఎ వలె 8-30 పి పూర్ణచంద్రరావు 8-55 హై ఎ. వలె; 9 15 ధిల్లీ రిలే 9-30 హై ఎ. వలె 10 00 స్వాతి తిరునాళ్ కృతులు 10-30 హై ఎ.వలె; 10-35 సమాప్తి జన గణ మన

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం వా: 6 45 మంగళ గానం; 7-00 తె వా: 7-15 సంగీతము జరి 7-30 మ. ఎ. వలె; 8-00 అం. వా: 8-15 సమాప్తి

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు 12 30 మ ఎ. వలె; 1-00 పి పార్థసారథి; 1-30 అం. వా: 1-40 గీతమంజరి; 1-50 తె. వా; 2-00 మధుర గీతం; 2-10 మ. ఎ. వలె; 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం. వా: 6-05 మ ఎ వలె; 6-20 వాతావరణ నూదన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ తమిళం; 6-35 వయోలిన్; 7-00 తె. వా; 7-15 వీణ క్లారినెట్ - విలయ విద్వాంసులు 7-30 వి. పార్థసారథి; 7-45 రాగం తానం పల్లవి; 8-30 శ్రోతలు కోరిన పాటలు 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం వా 9-15 ఆంగ్ల మున; 9-30 జాతీయ కార్యక్రమం - చర్చ 10-35 సమాప్తి - జన గణ మన.

దీపావళిసామాను కడుతుండగా ప్రమాదవశాత్తు జరిగిన ప్రేలుడు ఫలితంగా తూర్పు గోదావరిజిల్లా అంబాజీ పేటకు సమీపంగావున్న మాతవరంలో ఇద్దరికి చక్కబాలింది. అందులో ఒకరికి తీవ్రంగా కాలింది.

యెమెన్‌లో యుద్ధవిరమణకు ఈజిప్ట్ హర్షం

కైరో నవంబరు 9

రెండు సంవత్సరాలుగా యెమెన్ పర్వత ప్రాంతాల్లో సాగుతున్న సాయుధ సంఘర్షణలు యెమెన్ రిపబ్లికన్లకు యెమెన్ మాజీ రాజు ఇమామ్‌కు జరిగిన ఒప్పందం ఫలితంగా నిన్నటి నుండి నిలిచిపోయాయి ఇందుకే ఐక్యఅరబ్బు రిపబ్లిక్ (ఈజిప్టు) ప్రభుత్వం హర్షం ప్రకటించింది

నవంబరు 23 న సౌదీఅరేబియాకు సమీపంలోని యెమెన్ నగరంలో 180 మంది యెమెన్ నాయకులు సమావేశమై యెమెన్ ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకునే విమిత్తం ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు చేస్తారు

ఏ పరిస్థితుల్లోనూ మధ్యయుగపు నియంతృత్వం సాగడానికి వీల్లేదని మహమ్మద్ అల్ బాదర్‌ను తిరిగి అధికారంలోకి తీసుకొచ్చే ప్రశ్నేలేదని అతను, అతని కుటుంబం దేశం వదలి వెళ్ళిపోవలసిందేనని రిపబ్లికన్లు ప్రకటించారు

యెమెన్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడే వరకు ఈజిప్టు సైన్యాలు ఉక్కడే వుంటాయని రిపబ్లికన్లు తెల్పారు

ఇమామ్ మంత్రివర్గంలోని ప్రచార శాఖ మంత్రి ఏడెన్‌లో అక్టోబరు 23 న ఒక ప్రకటన చేస్తూ ఈ రెండు సంవత్సరాలలో ఈజిప్టియన్లు 2 లక్షల మంది యెమెన్లను చంపారని యెమెన్ రాజబలగం 30 వేల మంది ఈజిప్టియన్లను చంపారని అన్నారు

బ్రిటిష్ వర్గాల హర్షం

లండన్ నవంబరు 8

యెమెన్‌లో యుద్ధవిరమణ ఒప్పందం కుదిరినందుకు బ్రిటిష్ విదేశాంగశాఖ హర్షాన్ని ప్రకటిస్తూ నే దొక ప్రకటన చేసింది.

యెమెన్ ఒప్పందంపై వ్యాఖ్యానించవలసినదిగా పత్రికా విలేకరులు బ్రిటిష్ విదేశాంగ శాఖాధికారులనుకోరగా యెమెన్‌లో ఉద్రిక్త పరిస్థితి నడలినందుకు బ్రిటిష్ ప్రభుత్వం హర్షిస్తున్నది అని తెల్పారు.

యెమెన్‌లో నూతన ఒప్పందం ప్రకారం యుద్ధ విరమణను అధ్యక్షుడు అబ్దుల్లా అల్‌సలాల్ ప్రకటించాడని ఈజిప్టు వార్తా సంస్థ వెల్లడించింది

యెమెన్ 74 వేల చదరపుమైళ్ళ విస్తీర్ణం గల దేశం. 50 లేక 60 లక్షల జనాభా ఉంటారు

1962 లో మహమ్మద్ - అల్ బాదర్ తన తండ్రి అనంతరం ప్రభుత్వాధికారాన్ని చేబట్టాడు ఆ రోజుల్లో కర్నల్‌గావున్న ప్రెసిడెంటు సలాల్ తిరుగుబాటుచేసి రిపబ్లికన్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఇమామ్ పర్వత ప్రాంతానికి పారిపోయాడు.

పర్వత ప్రాంతాల్లో తన బలాన్ని సమీకరించుకొని రిపబ్లికన్ ప్రభుత్వంతో పాయుధ సంఘర్షణకు తలపడ్డాడు ఇమామ్, ఆయనకు సౌదీఅరేబియారాజు సహాయం అందజేస్తున్నాడు ప్రెసిడెంటు నాసర్ రిపబ్లికన్లకు సహాయంగా సైన్యాన్ని పంపారు

సూడాన్ అధ్యక్షునితో మంత్రుల విభేదాలు

సైనికమురా జరిపిన తిరుగుబాటు ప్రయత్నం వైఫల్యం: సైనికాధికారుల నిర్బంధం

కైరో నవంబరు 9

సూడాన్‌లో రదలు పోయిన సైనిక బలాల అధిష్ఠానవరంలోని ఏడు గురు సభ్యులను మాజీ విదేశాంగమంత్రి అహ్మద్ హేర్ ను, సస్పెండ్ చేయబడిన పోలీసు మినహరను డిప్యూటీ పోలీసు కమిషనర్‌ను నేటి తెల్లవారుజామున అధికారులుఅరెస్టుచేశారు దేశీయాంగ మంత్రి కైమెంట్ ఎమ్‌టోరో స్వయంగా దగ్గర వుండి వీరిని అరెస్టు చేయించారు

రద్దయిపోయిన సైనిక బలాల అధిష్ఠానవరంలోని 7 గురు సభ్యులు మేజర్ జనరల్ హోదాలోని వారే వీరు కొత్త ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్రపన్నారని, దానిపై వీరిని అరెస్టు చేశారని తెలుస్తున్నది

ఈ ఏడుగురు సైనికాధికారులను ప్రత్యేక విమానంలో సూడాన్- చాద్ సరిహద్దుప్రాంతంలోకి తీసుకువెళ్ళి అక్కడ నిర్బంధించారు

ధృవపడని వదంతి

సూడాన్‌లో అభివృద్ధి నిరోధక శక్తులకు ప్రాతినిధ్యం వహించే సైనిక ముఠా తిరుగుబాటు జరిపి అధికారం హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నించినదని ధ్రువపడని వార్తలు తెలుపుతున్నవి.

ఈ సైనిక ముఠా రేడియో కేంద్రాన్ని స్వాధీనం చేసుకొనడానికి టాంకులను వీధుల లోకి తీసుకొచ్చినదని, ఇది తెలిసి జనసమూహాలు వీధులలోకి వచ్చి ఈ ముఠా ప్రయత్నాలను నమ్ముచేశారని తెలుస్తున్నది

మంత్రివర్గంతో అబ్బూబాత్ విభేదాలు

ఖార్తూమ్‌లో ఏర్పడిన మంత్రివరానికి అధ్యక్షులు ఇబ్రహీమ్ అబ్బూద్‌కు భేదాభిప్రాయలుఏర్పడుతున్నసూచనలు కన్పిస్తున్నవి

ఐక్య అరబ్ రిపబ్లిక్‌తో సూడాన్ సన్నిహిత సంబంధాలు పెట్టుకోవాలని కోరుతున్న ఏడుగురు సైనికాధికారులను నిన్న ఇబ్రహీమ్ అబ్బూద్ మంత్రివరానికి తెలియకుండా నిర్బంధించాడు వీరంతా కొత్త ప్రభుత్వాన్ని పూర్తిగా సమర్థిస్తున్నవారే

దీనిపై సూడాన్ మంత్రివర్గం అధ్యక్షుడు ఇబ్రహీమ్ అబ్బూద్‌కు తీవ్ర అభిశంసన తెలుపగా సర్వసైన్యాధ్యక్షుని హోదాలో తాను అధర్మ తీసుకొన్నట్లు సైనిక క్రమశిక్షణకు అనువనరమన్నట్లు, అధ్యక్షుడు సమర్థించుకొన్నారట.

కాశ్మీర్ ప్రతిపత్తిపై ఆయూబ్

భారత ప్రయత్నాలకు పాక్ నిరసన తెలుపుతుందట

లాహోర్ నవంబరు 9

కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని తగ్గించేందుకు భారతదేశం చేస్తున్న ప్రయత్నాలకు పాకిస్తాన్ తీవ్ర నిరసన తెలియ జేస్తుందని అయూబ్ ఖాన్ అన్నాడు

ఢాకా నుండి నేడిక్కడికి వచ్చిన అయూబ్ ఖాన్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం దానిని తీవ్రమైన విషయంగా పరిగణించి నిరసన తెలియ జేసిందన్నాడు

భారతయూనియన్‌లో కాశ్మీర్‌ను కలిపివేసుకొనేందుకు భారతదేశంచేస్తున్న ప్రయత్నాల పట అయూబ్ విచారాన్ని వ్యక్తపరిచారు

తిండి గింజల కోసం పోర్టు ఉద్యోగుల ప్రదర్శన

విశాఖపట్నం నవంబరు 9

విశాఖపట్నంలో తిండిగింజల ధరలు విపరీతంగా పెరిగిపోయి, కిలో బియ్యం రు 1-10 పైసల ధరకు అమ్ముతూ వుండటమే గాక సరుకు దొరకని పరిస్థితులు ఏర్పడడంతో విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ పిలుపు నందుకొని నిన్న సాయత్రము పోర్టు కార్మికులు ట్రస్టు చైర్మన్ కార్యాలయం ఎదుట పోర్టు ఉద్యోగులకు పోర్టు ట్రస్టు కుటుంబ పరిమితిని బట్టి బియ్యం సప్లయి చేయాలని, ప్రస్తుతం పోర్టు అధికతలపోస్తున్నటు బియ్యం రొక్కానికి గాక అడుగుకి (పై నెల జీతంలో విరగగోసుకొనే పద్ధతిమీద) అమ్మాలని కోరుతూ 5 వ రోజే సాయంకాలం నినాదాలతో సాగుగంట ప్రదర్శన జరిపారు, కార్మికసంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులైన శ్రీయుతులు యం. వి భద్రం యం. భద్రమూర్తి శర్మగారలు యీ ప్రదర్శనకు నాయకత్వం వహించారు. (వి వి)

హైద్రాబాద్ హిందీ ప్రచారసభ హిందీ విద్వాన్ ఫలితాలు

హైద్రాబాద్ నవంబరు 8

హైద్రాబాద్ హిందీ ప్రచారసభ ఈ సంవత్సరం సెప్టెంబరులో జరిపిన హిందీ విద్వాన్ పరీక్షలో ఈక్రింది నెంబర్లుగల విద్యార్థులు కృతార్థులైనారు

ద్వితీయశ్రేణి: 14 15 18 23 50 84 88 99 138 145 156 215 216 217 (241) (208) 274 284 291 294 297 341

తృతీయశ్రేణి 1 2 3 11 19 20 21 28 29 33 47 48 51 55 56 58 66 68 78 నుండి 81 87 90 94 96 103 07 10 11 13 18 19 23 25 40 43 54 70 76 77 79 83 94 200 02 05 06 20 21 31 35 39 (40) (43) 46 52 53 54 59 (64) 65 71 85 86 88 95 305 నుండి 08 12 14 16 20 నుండి 27 34 36 37 40 42 43 44 45 51 53 55

మౌఖిక పరీక్ష

247 356 357 358 359 360

ప్రాక్టెక్లువేసిన నెంబర్లుగల విద్యార్థులు మౌఖిక పరీక్షకు మాత్రమే హాజరు కావలయును

తాయచోటి కేంద్రం ఫలితాలు పరిశీలనలో ఉన్నాయి

డా. చెరియన్, శ్రీ కె. సి. రెడ్డి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ గవర్నర్లుగా నియామకం

న్యూఢిల్లీ నవంబరు 9

మహారాష్ట్ర గవర్నరుగా డా పి వి చెరియన్ మధ్యప్రదేశ్ గవర్నరుగా శ్రీ కె సి రెడ్డి నియమించబడినట్లు నేడు రాష్ట్రపతి భవనం నుండి ఒక పత్రికా ప్రకటన వెలువడింది

శ్రీమతి విజయలక్ష్మీపండిట్ రాజీనామా కారణ గా మహారాష్ట్ర గవర్నరు స్థానం ఖాళీ అయిన విషయం పాఠకులకు విదితమే డా॥ చెరియన్ గతంలో మద్రాసు శాసన మండలి చైర్మన్‌గా పనిచేశారు

శ్రీ కె సి రెడ్డి ప్రస్తుతం పార్లమెంటులో కాంగ్రెస్‌పార్టీ ఉప నాయకుడుగా వున్నారు ఈయన మైసూరు నియోజకవర్గం నుండి లోక్ సభకు ఎన్నికైనారు

దొంగధనం స్వాధీనం

కలకత్తా, నవంబరు 9

నేడు కలకత్తా బుర్రాబజారు ప్రాంతంలో ఒక పివర్మెంట్ల షాపుమీద పోలీసులు దాడి జరిపి సోదాచేయగా రు 1 32 000 ల దొంగ ధనమూ, 10 వేల రూపాయల విలువగల నగలూ సవరనులూ దొరికాయి

దుకాణం యజమాని కొడుకును పోలీసులు అరెస్టుచేశారు.

విశాఖపట్నానికి కేంద్ర పరిశ్రమల శాఖ అధికారి రాక

రసాయన పరిశ్రమ యంత్ర ఫ్యాక్టరీ నిర్మాణ విషయమై

హైద్రాబాద్ నవంబరు 9

కేంద్ర పరిశ్రమల శాఖకు చెందిన శ్రీ రామ్ ఈ వేళ విశాఖపట్నం వస్తున్నారు రసాయనిక పరిశ్రమకు కావలసిన యంత్రాలను తయారుచేసే ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో ఈయన వస్తున్నారు. ఈ ఫ్యాక్టరీని మూడు కోట్ల రూపాయల ఖర్చుతో ప్రభుత్వ రంగంలో నిర్మిస్తారు

జింక్ ఫ్యాక్టరీని విశాఖపట్నంలో నిర్మిస్తారని అనుకున్నారు కాని గోవా కలకత్తా సమీపంలో హల్దియాలు ఇప్పుడు ఫ్యాక్టరీకోసం పోటీ పడుతున్నాయని తెలుస్తూంది ఈ ఫ్యాక్టరీని కూడా ప్రభుత్వ రంగంలోనే అదుకోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు ఈ ఫ్యాక్టరీకి విశాఖపట్నం ఎంతవరకు అనుకూలమయిన ప్రదేశమో పరిశీలించేందుకు పోలెండు పునులు ఇప్పటికే భారత ప్రభుత్వోద్యోగులతో కలిసి విశాఖపట్నం ప్రాంతాలను చూచి వెళ్ళారు (వి వి)

సేతు సముద్రం ప్రాజెక్టు

4 వ పంచవర్ష ప్రణాళిక కాలంలో నిర్మాణం

నెహ్రూనగర్ (గుంటూరు) నవంబరు 9

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో సేతు సముద్రం ప్రాజెక్టును చేర్చుటకు ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తీసుకున్న స్థైర్యమైన వైఖరికి నేవల్ నౌకాలోర్డు చైర్మన్ శ్రీ రఘునాథసింగ్ వారిని అభినందించారు

శ్రీ రఘునాథ్‌సింగ్ గుంటూరు నెహ్రూ నగర్‌లో జరుగుతున్న ఏ ఐ సి సి సమావేశంలో పాలొనుటకు ఇక్కడకు వచ్చారు

సేతుసముద్రం సమీపంలో పాంబన్ వద్ద ఒక వంతెన నిర్మాణం గురించి కూడా నాల్గవ పంచవర్ష ప్రణాళికలో చేర్చుతున్నట్లు శ్రీ శాస్త్రి తనతో చెప్పారని వీరు తెలియజేశారు

శ్రీశైల క్షేత్ర నగర ఆలిండియా ఆర్యవైశ్య అన్నసత్ర సంఘం, శ్రీశైలం ఆఫీసు, తర్లుపాడు (ఆంధ్ర)

శ్రీశైలంలో పైసత్ర ఆవరణలో శ్రీ సాంబసదాశివ నామ సప్తాహం 17-11-64 నుండి 23-11-64 వరకు జరుగును 24-11-64 పూర్ణాహుతి జరుగును ప్రతిరోజు హరికథలు, ఉపన్యాసములున్నూ రాత్రిబంగళ్ళ నామ భజనలున్నూ జరుగును ఆర్యవైశ్యులకు షడ్రసోపేత భోజన వసతులు గలవు

వివరములకు:
మూర్తి వెంకటేశ్వర్లు, (సెక్రటరీ) తర్లుపాడు ఆంధ్ర

ఇట్లు
గ్రంథి రఘురామగుప్త, ప్రసిడెంటు మార్కాపురం ఆంధ్ర

మన్సాస్ లాటరీ

25-10-64 న జరిగిన కె సి లాటరీ డ్రాకు హాజరయి శ్రీ ఇక్బాల్ చంద్ బురానా ఢిల్లీ తిరిగి వచ్చారు గెలుపొందిననవారి వివరములు తెలుసుకొనగోరువారు ఆయనతో సంప్రతించండి మన్సాస్ లాటరీ (ఆంధ్ర ప్రభుత్వం వారిచే అనుమతింపబడినది) డ్రా ప్రకటించడంలో ఆప్పుడు ప్రకటించ వుంది

మొదటి బహుమతి గెలుపొందే అదృష్టము పొందుటకు మీరు లాటరీలో కలవండి

ముగింపు: 25—11—64 డ్రా 20—12—64

మొదటిబహుమతి రు 1 15 000/- మరి యితర అనేక బహుమతులు టిక్కెటు ఒకటి రు 1/- మనియార్డరు లేదా పోస్టలు ఆర్డరు ద్వారా రు 12/- లు పంపి కంపెనీ రేటుకే టిక్కెట్టు పుస్తకము ఇండియాలోని చీఫ్‌డిస్ట్రిబ్యూటర్సు అయిన మెస్సర్సు యం ఆర్ కం, 3 కుర్జిన్ మార్కెటు, సర్దార్ బజార్ ఢిల్లీ 6 (ఫోను: 220714) నుండి పొందండి

నోటు:-మీరుకూడా టిక్కెట్లు మరియు పుస్తకములు, బహుమతి లిస్టులు దిగువనవారి నుండి కంపెనీ రేటుకే పొందండి

(1) శ్రీ ఇక్బాల్‌చంద్ బురానా, 1-ఎ/56 లజపత్‌నగర్ న్యూఢిల్లీ
(2) శ్రీ ఇందర్‌కుమార్‌చోలా, ఎ/54, కల్కాజీ కాలనీ న్యూఢిల్లీ.
(3) డాక్టరు సి. సి బురానా రసక్ బజార్ జలంధర్ (పంజాబు)



సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు) పేటుకూరు బలరామమూర్తి తుమ్మల వెంకటరామయ్య విశాలాంధ్ర విజ్ఞానసమితిరచిత ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అన్న ప్రెంటర్స్, విజయవాడ-4